భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

తెలుగు దినపత్రిక

ASN NEWS

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి   తెలంగాణ - రంగారెడ్డి   సంపుటి : 01   సంచిక : 270   శుక్రవారం , అక్టోబర్ 30, 2026 ,   పేజీలు - 12   వెల : 1 /-

కరువులో మూసీ సుందరీకరణ ఎందుకు?

● రూ.1.50 లక్షల కోట్లను రైతులు, ప్రజల కోసం ఖర్చు చేయాలి ● డీపీఆర్ లేకుండానే భారీ ప్రాజెక్టు చేపడుతున్నారంటూ కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్ 29 : రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో 365 మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో, మూసీ సుందరీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. మిగతా2లో...

తెలంగాణలో పెట్టుబడులకు భరోసా నాదే!

- ప్రతి రూపాయికీ భద్రత కల్పిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి
- పెట్టుబడులను రెట్టింపు చేయండి.. పూర్తి సహకారం అందిస్తాం

2లో

'కొండా' యూటర్న్.. బీఆర్ఎస్‌లోకి వెళ్తారా?

- కేటీఆర్‌పై గత వ్యాఖ్యలను ఉపసంహరించుకున్న కొండా సురేఖ

హైదరాబాద్,అక్టోబర్ 29 :మాజీ మంత్రి కొండా సురేఖ రాజకీయ వైఖరి మరోసారి చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై గతంలో చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటూ ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. తన వ్యాఖ్యల వల్ల కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులు బాధపడి ఉంటే చింతిస్తున్నట్లు పేర్కొన్నారు.గతంలో కేటీఆర్‌పై కొండా మిగతా2లో...

నవంబర్ 1న భారీ నిరసన ర్యాలీ

స్పష్టం చేసిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

ఎస్ఐఆర్ ప్రక్రియకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని వెల్లడి



2లో

100 శాతం ఇథనాల్ వాహనాలకు ఇంధనం ఎలా?

● కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు ● రైతుల ప్రయోజనాలు, పర్యావరణంపై దృష్టి పెట్టాలని సూచన

2లో

తెలంగాణ విజయగాథలో భాగస్వాములవుతాం

● తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం ● 2047 నాటికి 3 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలి ● పెట్టుబడులకు అపార అవకాశాలు.. అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వామ్యం: పీయూష్ గోయల్

హైదరాబాద్,అక్టోబర్ 29 : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానంలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉంటుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను 3 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్య సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిగతా2లో...

బ్యాలెట్ ద్వారా బీజేపీకి బుల్లెట్ దింపాం!

బీజేపీకి కంచుకోటగా భావించే ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ విజయాలు

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యలు

2లో

మియాపూర్ భూములు ప్రభుత్వానివే!

● 550 ఎకరాలపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో విజయం

హైదరాబాద్,అక్టోబర్ 29 : హైదరాబాద్ లోని మియాపూర్ భూములపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో విజయం లభించింది. సుమారు 550 ఎకరాల భూమిపై యాజమాన్య హక్కులు తమవేనంటూ ప్రైవేటు వ్యక్తు లు దాఖలు చేసిన అప్పీళ్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న భూ వివాదానికి ముగింపు పలికినట్లయింది.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్‌లోని సర్వే నంబర్లు 100, 101లో ఉన్న భూములపై ఈ వివాదం కొనసాగుతోంది. గతంలో ప్రత్యేక న్యాయస్థానం ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇవ్వగా, 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మిగతా2లో...

తెలంగాణ, ఏపీలో 'సర్' గడువు పొడిగింపు

- నవంబర్ 26 వరకు క్లెయిములు, అభ్యంతరాలకు అవకాశం
- నవంబర్ 30న తుది ఓటర్ల జాబితా విడుదల



2లో

'సర్'పై ప్రతిపక్షాల ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు బీజేపీ వ్యూహం

- నితీన్ నబీన్ ఆధ్వర్యంలో కీలక సమావేశాలు

2లో

డిజిటల్ మోసాల్లో బ్యాంకులదే బాధ్యత

- బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి: సుప్రీంకోర్టు

2లో

100 శాతం ఇథనాల్ వాహనాలకు ఇంధనం ఎలా?

న్యూఢిల్లీ,అక్టోబర్ 29 100 శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలకు అనుమతి ఇస్తే, వాటికి అవసరమైన ఇంధనాన్ని ఎలా సరఫరా చేస్తారని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇలాంటి వాహనాలకు పెద్ద మొత్తంలో ఇథనాల్ అవసరమవు తుందని, అందుకు తగిన ఉత్పత్తి, సరఫరా వ్యవస్థను ఎలా ఏర్పాటు చేస్తారో వివరించాలని సూచించింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేతో కూడిన ధర్మాసనం ఇథనాల్ కేటాయింపు లకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ప్రశ్నలు లేవనెత్తింది. వాహనాలు పూర్తిస్థాయిలో ఇథనాల్‌తో నడిచేందుకు అనుమతించినట్లు వచ్చిన వార్తలను ప్రస్తావిస్తూ, అవసరమైన ఇంధనాన్ని అందుబాటులోకి తీసుకురావడంపై స్పష్టత కోరింది. దీనిపై స్పందించిన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, ఇలాంటి మార్పులకు భారీ స్థాయిలో తయారీ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాల్సి ఉంటుందని తెలిపారు.**రైతుల ప్రయోజనాలకూ ప్రాధాన్యం** ఇథనాల్ విధానాన్ని పరిశీలించేటప్పుడు పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల సంక్షేమం, ప్రజా ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం సూచించింది. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజలకు ప్రయోజనం కలిగేలా విధానాలు ఉండాలని పేర్కొంది. రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే అంశానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. మరోవైపు, కేంద్ర రహదారి రవాణా మంత్రిత్వ శాఖ అక్టోబర్ 26న వాహన నిబంధనల్లో సవరణలు చేసింది. ఈ మార్పులతో అధిక ఇథనాల్ మిశ్రమాలతో పాటు దాదాపు స్వచ్ఛమైన ఇథనాల్‌తో నడిచే వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ నిబంధనల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. అయితే, పెట్రోల్‌లో ఇథనాల్ కలిపే శాతాన్ని ప్రస్తుతం ఉన్న 20 శాతానికి మించి పెంచే తక్షణ ప్రణాళిక లేదని కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి అక్టోబర్ 27న వెల్లడించారు.ఇథనాల్ సరఫరా సంవత్సరం 202526కు సంబంధించి కేటాయింపులపై కొనసాగుతున్న కేసులో సుప్రీంకోర్టు తదుపరి విచారణను నవంబర్‌కు వాయిదా వేసింది. ఇథనాల్ వినియోగాన్ని ప్రోత్సహించే విధానాల్లో సరఫరా సామర్థ్యం, రైతుల ఆదాయం, పర్యావరణ ప్రభావాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరాన్ని ఈ విచారణ మరోసారి ముందుకు తెచ్చింది.

తెలంగాణలో పెట్టుబడులకు భరోసా నాదే!

ప్రతి రూపాయికీ భద్రత కల్పిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

పెట్టుబడులను రెట్టింపు చేయండి.. పూర్తి సహకారం అందిస్తాం

న్యూఢిల్లీ,అక్టోబర్ 29 : తెలంగాణలో పెట్టే ప్రతి రూపాయి పెట్టుబడికీ పూర్తి భద్రత కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి పెట్టుబడులకు తానే సంరక్షకుడిగా వ్యవహరిస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వ్యాపార విస్తరణకు ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని, పెట్టుబడులు, వ్యాపార వృద్ధి, లాభాల అంచనాలను రెట్టింపు చేసుకోవాలని అంతర్జాతీయ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. డిసెంబరు 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026' సన్నాహక కార్యక్రమం గురువారం ఢిల్లీలో జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. పెట్టుబడిదారుల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకొని వాటిని ప్రభుత్వ విధానాల్లో అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి అడ్డంకులను తొలగించడం, అవసరమైన విధానపరమైన సహకారం అందించడం తన బాధ్యతని పేర్కొన్నారు. **ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ** హైదరాబాద్ ఇకపై ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు వంటి నగరాలతో మాత్రమే కాకుండా న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి అంతర్జాతీయ నగరాలతో పోటీ పడే స్థాయికి ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణను పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 'తెలంగాణ రైజింగ్2047' లక్ష్యంలో భాగంగా 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ల స్థాయికి, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను ప్రస్తుత ఐదు శాతం నుంచి పది శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. **అభివృద్ధికి కేంద్రం సహకారం** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేదని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో పనిచేస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, పుణెకు మూడు హైస్పీడ్ రైలు మార్గాల ఏర్పాటు, వరంగల్, ఆదిలాబాద్‌లలో కొత్త విమానాశ్రయాల ప్రతిపాదనలకు కేంద్రం సహకరిస్తోందని వివరించారు. ప్రాంతీయ వలయ రహదారి, మెట్రో రైలు విస్తరణ, నేవీ రాడార్ కేంద్రం వంటి అభివృద్ధి కార్యక్రమాలనూ ప్రస్తావించారు.రాజీవ్ గాంధీ కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అమలు చేసిన ఆర్థిక సంస్కరణలు దేశ అభివృద్ధికి పునాది వేశాయని సీఎం పేర్కొన్నారు. వివిధ రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ హైదరాబాద్ పెట్టుబడుల ప్రస్థానానికి తమ వంతు సహకారం అందించాయని గుర్తుచేశారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో అంతర్జాతీయ పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలని ఆహ్వానించారు.

కరువులో మూసీ సుందరీకరణ ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

కరువు సమయంలో ఈ ప్రాజెక్టును వాయిదా వేసి, ప్రతిపాదిత రూ.1.50 లక్షల కోట్లను రైతులు, ప్రజల సంక్షేమానికి వినియోగించాలని డిమాండ్ చేశారు.గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, సాగునీటి కొరత, విద్యుత్ సమస్యలతో పంటలు ఎండిపోతుంటే మూసీ సుందరీకరణ అవసరమేంటని ప్రశ్నించారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) లేకుండానే భారీ ప్రాజెక్టు చేపడుతున్నారని ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

రైతుల సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి గోదావరి, కృష్ణా నదుల నీటిని సమర్థంగా వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. మల్లన్నసాగర్ నుంచి 10 టీఎంసీల నీటిని మూసీలోకి తీసుకురావాలనే ప్రతిపాదనపై ప్రశ్నలు లేవనెత్తారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడంతో పాటు విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని కోరారు. రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలి డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌పై కూడా కేటీఆర్ విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలతో కుదుర్చుకున్న ఒప్పందాలు, వాస్తవంగా వచ్చిన పెట్టుబడులు, కల్పించిన ఉద్యోగాల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలకు విద్యుత్, నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బ్యాలెట్ ద్వారా బీజేపీకి బుల్లెట్ దింపాం!

హైదరాబాద్,అక్టోబర్ 29 : బ్యాలెట్ ద్వారా బీజేపీకి బుల్లెట్ దింపామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఎన్ని స్థానాలు గెలిచామన్నది మాత్రమే కాకుండా, ఎక్కడ విజయం సాధించామన్నది కూడా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. బీజేపీకి బలమైన ప్రాంతాలుగా భావించే చోట్ల కూడా ప్రతిపక్ష పార్టీలు విజయాలు సాధించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుందని అన్నారు.బీజేపీకి కంచుకోటగా భావించే నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ విజయం సాధించిందని, ప్రధాని నరేంద్ర మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసిలో సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థులు గెలిచారని మహేశ్‌కుమార్ గౌడ్ ప్రస్తావించారు. ఈ ఫలితాలు ప్రజల రాజకీయ అభిప్రాయాల్లో మార్పును సూచిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల ఫలితాలపై బీజేపీ ఆత్మపరిశీలన చేసుకోవాలని వ్యాఖ్యానించారు.**నవంబర్ 1న ఢిల్లీలో భారీ ర్యాలీ** ఢిల్లీలో నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న ఇండియా కూటమి నిరసన ర్యాలీకి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్తాయని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ, ఓటర్ల హక్కులకు సంబంధించిన అంశాలపై ప్రతిపక్షాలు తమ నిరసనను తెలియజేయనున్నాయని పేర్కొన్నారు.ర్యాలీకి కార్యకర్తలను తరలించేందుకు ప్రత్యేక రైళ్లను నిరాకరించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల నిరసనను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ కార్యకర్తలు ఢిల్లీకి వెళ్లి ర్యాలీలో పాల్గొంటారని స్పష్టం చేశారు.బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ, ఎన్నికల ప్రక్రియపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. నవంబర్ 1న జరిగే ర్యాలీని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

తెలంగాణ, ఏపీలో 'సర్' గడువు పొడిగింపు

న్యూఢిల్లీ,అక్టోబర్ 29 : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువును భారత ఎన్నికల సంఘం పొడిగించింది. క్లెయిములు, అభ్యంతరాల నమోదుకు నవంబర్ 26 వరకు అవకాశం కల్పించింది. ఈ రెండు రాష్ట్రాల్లో తుది ఓటర్ల జాబితాలను నవంబర్ 30న ప్రచురించనున్నట్లు ప్రకటించింది.ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో ప్రజలకు మరింత సమయం ఇవ్వాలన్న అభ్యర్థనల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. గడువు పొడిగించాలంటూ బుధవారం సుప్రీంకోర్టు చేసిన సూచనల తర్వాతి రోజే ఈసీ సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఓటర్ల జాబితాల్లో పేర్ల నమోదు, వివరాల సవరణ, అభ్యంతరాల పరిష్కారానికి ఈ నిర్ణయం ఉపయోగపడనుంది. **ఇతర రాష్ట్రాల్లోనూ గడువు పెంపు** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, హరియాణా, నాగాలాండ్, ఢిల్లీలోనూ ఎస్ఐఆర్ షెడ్యూల్‌లో మార్పులు చేశారు. మహారాష్ట్రలో క్లెయిములు, అభ్యంతరాల నమోదుకు నవంబర్ 13 వరకు గడువు ఇచ్చారు. అక్కడ నోటీసులు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ నవంబర్ 25 వరకు కొనసాగుతుంది. తుది ఓటర్ల జాబితాను నవంబర్ 30న విడుదల చేయనున్నారు.ఢిల్లీలో క్లెయిములు, అభ్యంతరాల నమోదుకు నవంబర్ 25 వరకు అవకాశం కల్పించారు. అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ డిసెంబర్ 15 వరకు కొనసాగనుండగా, తుది ఓటర్ల జాబితాను డిసెంబర్ 22న ప్రచురించనున్నారు.ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలను సరిచూసుకొని, అవసరమైన మార్పుల కోసం నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అధికారులు సూచిస్తున్నారు.

నవంబర్ 1న భారీ నిరసన ర్యాలీ

న్యూఢిల్లీ,అక్టోబర్ 29 : నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిరసిస్తూ ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా చేపట్టనున్న ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసే ప్రసక్తే లేదని తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే తమ పోరాట లక్ష్యమని పేర్కొన్నారు.ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరించిన తీరుపై ఖర్గే విమర్శలు చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ, ఈ అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు. ఓటర్ల జాబితాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై బాధ్యత వహించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నిరసనకు అన్ని ప్రతిపక్ష పార్టీలు మద్దతుగా ఉన్నాయని ఖర్గే తెలిపారు.ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా నవంబర్ 1న జరిగే ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ ప్రజలకు పిలుపునిచ్చింది.

మియాపూర్ భూములు ప్రభుత్వానివే!

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఆ నిర్ణయాన్ని సమర్థించింది. ఈ తీర్పులను సవాలు చేస్తూ ప్రైవేటు వ్యక్తులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.దాదాపు 23 ఏళ్లుగా కొనసాగిన న్యాయపోరాటంలో తాజాగా సుప్రీంకోర్టు అప్పీళ్లను కొట్టివేయడంతో ప్రభుత్వ భూముల హక్కులపై స్పష్టత వచ్చింది. విలువైన భూములను పరిరక్షించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ఈ తీర్పు కీలకంగా మారింది.

'సర్'పై ప్రతిపక్షాల ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు బీజేపీ వ్యూహం

న్యూఢిల్లీ,అక్టోబర్ 29 : ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (సర్)పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు బీజేపీ వ్యూహరచన చేసింది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితీన్ నబీన్ గురువారం ఢిల్లీలో పార్టీ ప్రధాన కార్యదర్శులతో పాటు కేంద్ర మంత్రులతో సమావేశాలు నిర్వహించారు. సర్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని ప్రజల్లోకి వెళ్లి సమర్థంగా ఎదుర్కోవాలని చర్చించినట్లు సమాచారం.నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించనున్న ర్యాలీ నేపథ్యంలో ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఏర్పడింది. సర్ ప్రక్రియపై ప్రజలకు వాస్తవాలను వివరించడంతో పాటు, పార్టీ చేపట్టిన కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని నేతలు నిర్ణయించినట్లు తెలిసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపైనా సమావేశాల్లో చర్చించారు.

డిజిటల్ మోసాల్లో బ్యాంకులదే బాధ్యత

- బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,అక్టోబర్ 29 : డిజిటల్ అరెస్టు, సైబర్ మోసాల వల్ల ఖాతాదారులు నష్టపోతే, బ్యాంకులు తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించనట్లు తేలిన సందర్భాల్లో బాధితులకు పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అనుమానాస్పద లావాదేవీలను ముందుగానే గుర్తించి, నగదు బదిలీని నిలిపివేసే చర్యలు చేపట్టాలని సూచించింది.ఖాతాదారుల సాధారణ లావాదేవీలకు భిన్నంగా భారీ మొత్తాలు బదిలీ అవుతున్నప్పుడు బ్యాంకులు అప్రమత్తం కావాలని ధర్మాసనం పేర్కొంది. అవసరమైతే కృత్రిమ మేధ సాయంతో అనుమానాస్పద లావాదేవీలను గుర్తించి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని సూచించింది. సైబర్ మోసాల నియంత్రణకు రిజర్వు బ్యాంకు రూపొందిస్తున్న నిబంధనలను కూడా పరిశీలించనున్నట్లు తెలిపింది.

'కొండా' యూటర్న్.. బీఆర్ఎస్‌లోకి వెళ్తారా?

(మొదటి పేజీ తరువాయి)

సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వివాదానికి దారితీశాయి. ప్రస్తుతం ఆమె మంత్రివర్గం నుంచి తొలగించబడిన నేపథ్యంలో, తాజాగా చేసిన ప్రకటన రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ పరిణామంతో కొండా దంపతులు బీఆర్ఎస్‌లో చేరుతారనే ఊహాగానాలు మళ్లీ మొదలయ్యాయి. గతంలోనూ పార్టీ మార్పుపై ప్రచారం జరిగినప్పటికీ, దీనిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. కేటీఆర్‌పై వ్యాఖ్యలను ఉపసంహరించుకోవడం రాజకీయ సయోధ్యకు సంకేతమా? లేక వ్యక్తిగతంగా చేసిన ప్రకటన మాత్రమేనా? అనేది స్పష్టత రావాల్సి ఉంది. కొండా సురేఖ తదుపరి రాజకీయ అడుగులపై ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆసక్తి నెలకొంది.

తెలంగాణ విజయగాథలో

భాగస్వాములవుతాం

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తే మరిన్ని పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.తెలంగాణలో ఔషధ, రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఆహార శుద్ధి, కృత్రిమ మేధ వంటి రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తాండూరు కందిపప్పు, నిజామాబాద్ పసుపు వంటి ప్రత్యేక గుర్తింపు కలిగిన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేయాలని సూచించారు. వీటి ఎగుమతులను ప్రోత్సహించడం ద్వారా రైతులకు, స్థానిక పరిశ్రమలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ, వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు వంటి కీలక ప్రాజెక్టులు రాష్ట్ర పారిశ్రామిక రంగ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా ఎగుమతిదారులకు కలిగే అవకాశాలను పరిశ్రమలు వినియోగించుకునేలా జిల్లాల స్థాయిలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. రాష్ట్రం నిర్దేశించుకున్న దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాల

మైనంపల్లి గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో RCO ఆకస్మిక తనిఖీ

- విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్ స్కిల్ డెవలప్మెంట్‌కు శ్రీకారం
- 12 రోజుల ఉద్యోగ శిక్షణ, AI ట్రైనింగ్
- గిరిజన డిగ్రీ కళాశాలలో తనిఖీలు
- మెస్, కళాశాల రికార్డుల పరిశీలన మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థినులకు నైపుణ్య శిక్షణ
- RCO శ్రీనివాసరాయ్ పర్యవేక్షణ

దేవరకొండ / మైనంపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య: దేవరకొండ మండలం మైనంపల్లి తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో రీజినల్ కో-ఆర్డినేటర్ (RCO) శ్రీనివాసరాయ్ గారు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఉదయం కళాశాలకు చేరుకున్న ఆయన ముందుగా కళాశాల అకడమిక్ రికార్డులు, అటెండెన్స్ రిజిస్టర్లు, మెస్ నిర్వహణ, మెనూ, నాణ్యత, విద్యార్థినుల వసతి సౌకర్యాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ గారిని, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశమై కెరీర్ గైడెన్స్ పై మాట్లాడారు. డిగ్రీ తర్వాత ఉన్న ఉన్నత చదువులు, పోటీ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలు, స్కిల్ డెవలప్మెంట్ ఆవశ్యకతపై విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. గిరిజన విద్యార్థినులు చదువుతో పాటు నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. అదేవిధంగా కళాశాలలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ క్లాసులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రైనర్ బి.పూర్ణశ్రీ గారు విద్యార్థినులకు 12రోజుల పాటు ఉద్యోగ శిక్షణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI)పై అవగాహన కల్పించే ట్రైనింగ్ ఇవ్వనున్నట్లుCGC కోఆర్డినేటర్ GP జ్ఞానేశ్వరి (DL in Commerce) తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థినులకు ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూని కేషన్ స్కిల్స్, డిజిటల్ నైపుణ్యాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

మునగాల కొండలరావు డిగ్రీ కళాశాలలో 12వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు-గోల్డ్ మెడల్స్ ప్రదానం

దేవరకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా పట్టభద్రుల దినోత్సవం

- బంగారు పతకాలు అందుకున్న విద్యార్థులు
- ప్రతిభకు పట్టం - దేవరకొండ అటానమస్ కళాశాలలో గోల్డ్ మెడల్స్ సందడి విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య గ్రాడ్యుయేషన్ డే - తల్లిదండ్రుల సంతోషం

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య : దేవరకొండ పట్టణంలోని మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో 12వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్‌శ్రీ రామావత్ రవి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేశారు.గోల్డ్ మెడల్స్ అందుకున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి హాజరై ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో గ్రాడ్యుయేషన్ రోజు ఎంతో కీలకమని, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు తమ ప్రతిభకు నిదర్శనంగా నిలిచారని అన్నారు. ఉన్నత విద్య, ఉద్యోగ రంగాల్లో రాణించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గోల్డ్ మెడల్ డోనర్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే విద్యార్థుల జీవితంలో మైలురాయిగా నిలుస్తుందని, విద్యార్థుల విజయం వెనుక తల్లిదండ్రులు, అధ్యాపకుల కృషి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో MGU COE ఉపేందర్ రెడ్డి,గోల్డ్ మెడల్ సెక్రటరీ MJF లయన్ ధనుంజయ సముద్రాల, CPDC సెక్రటరీ MJF లయన్ డాక్టర్ పెరుమాళ్ళ జాన్ శాంసన్, అలుమ్ని ప్రెసిడెంట్ వీజీఖీ లయన్ గాజుల రాజేష్, అలుమ్ని సెక్రటరీ లయన్ డాక్టర్ కేతన బోయిన మల్లికార్జున్, వీజీఖీ లయన్ పగిడిమర్రి రఘురాములు, పగిడిమర్రి రాధారాణి, లయన్ మోర భీష్మాచారి, ఇమ్మడి భద్రయ్య, రమావత్ శ్రీను, నెమ్మికంటి గౌరీశంకర్, బెజవాడ శేఖర్,పొనుగోటి జనార్దన్ తదితర గోల్డ్ మెడల్ డోనర్స్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, జూజు లింగారెడ్డి, చీజజ జూ నాగేందర్, డాక్టర్ ఎం. ప్రభాకర్, డాక్టర్ వి.మకట్లాల్, డాక్టర్ కే. రేణుక తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎనిమిది రాష్ట్రాల్లో రెగ్యులరైజేషన్ సాధ్యమైనప్పుడు.. తెలంగాణలో ఎందుకు కాదు?

- NHM ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు టీడీపీ అండగా ఉంటుంది
- ప్రభుత్వం స్పందించకపోతే వచ్చే బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తాం
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, ప్రొఫెసర్ జ్యోత్స్న తిరునగరి

నాగర్‌కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో చీఎవీ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ సాధ్యమైనప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, NIMA అడ్వైజర్ ప్రొఫెసర్ జ్యోత్స్న తిరునగరి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో NHM JAC ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో NHM ఉద్యోగులు సమ్మె ప్రారంభించిన వారం రోజుల్లోనే ప్రభుత్వం స్పందించి చర్చలు జరిపిందని, 30 శాతం వేతనాల పెంపుతోపాటు రెగ్యులరైజేషన్ అంశంపై కమిటీ ఏర్పాటు చేసి లిఖితపూర్వక హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. అక్కడ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపుతున్నప్పుడు తెలంగాణలో ఎందుకింత నిర్లక్ష్యమని ప్రశ్నించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి చీఎవీ ఉద్యోగుల సమస్యలు పట్టవా? ముఖ్యమంత్రి దృష్టికి వారి ఆవేదన చేరలేదా? అని నిలదీశారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజారోగ్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న NHM ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. NHM ఉద్యోగుల హక్కులు సాధించే వరకు వారికి అండగా ఉంటానని ప్రొఫెసర్ జ్యోత్స్న తిరునగరి భరోసా ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లేందుకు టీడీపీ తెలంగాణ రాష్ట్ర శాఖ తరపున ప్రత్యేక లేఖలు రాస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే వచ్చే బుధవారం నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగులు అధైర్యపడకుండా ఐక్యతతో పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో NHM JAC జిల్లా అధ్యక్షుడు డా. బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్ పాషా, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కె. రమేష్, టీడీపీ సీనియర్ నాయకులు బాలకృష్ణ, సుధాకర్, చంద్రయ్య, రామకృష్ణతో పాటు పలువురు చీఎవీ ఉద్యోగులు పాల్గొన్నారు. తమ పోరాటానికి సంఘీభావం తెలిపి, సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని భరోసా ఇచ్చిన ప్రొఫెసర్ జ్యోత్స్న తిరునగరి గారికి చీఎవీ జీూజ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగుపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణకు అరుదైన గౌరవం

- డిగ్రీ ఫైనల్ ఇయర్‌లో ఉత్తమ విద్యార్థిగా అవార్డు
- ఘనంగా సన్మానించిన గ్రామ సర్పంచ్ చాట్ల రమాదేవి రాములు

దేవరకొండ,29అక్టోబర్: తెలుగుపల్లి గ్రామానికి చెందిన మదన బోయిన రామకృష్ణ (తండ్రి: వెంకటయ్య) ఎం.కె.ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థిగా ఉత్తమ స్టూడెంట్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ ప్రతిభను గుర్తించి, గ్రామస్థులు మరియు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. డిగ్రీ తుది సంవత్సరంలో ఉత్తమ విద్యార్థిగా అవార్డు అందుకోవడంతో పాటు, మండల స్థాయిలో తెలుగుపల్లి గ్రామానికి మంచి గుర్తింపు తీసుకువచ్చినందుకు గాను తెలుగుపల్లి సర్పంచ్ చాట్ల రమాదేవి రాములు స్వయంగా రామకృష్ణను శాలువాతో సత్కరించారు. రామకృష్ణ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని, మరు పై చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు మదనబోయిన వెంకటయ్య, నాగమణిలతో పాటు సత్యనారాయణ, కృష్ణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక ఫలితాలైనా చూసి కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలి!

- బ్యాలెట్ పేపర్లతో జరిగిన ఎన్నికల్లోనూ బీజేపీ-జేడీఎస్ కూటమిదే విజయం
- బీజేపీ ఓబీసీ మోర్చా నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్

నాగర్ కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో ఈర్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలిస్తున్న రాష్ట్రంలో మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ-జేడీఎస్ కూటమి నాలుగు స్థానాల్లో విజయం సాధించిందని పేర్కొంటూ, ఎన్నికల ఫలితాలను కాంగ్రెస్ నాయకులు గమనించాలని సూచించారు. ప్రజల తీర్పును గౌరవించాలని, ఎన్నికల ప్రక్రియపై విమర్శలు చేసే ముందు వాస్తవాలను పరిశీలించాలని అన్నారు. ఓటు చోరీ అంటూ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ, ఎన్నికల ఫలితాలే ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన పేర్కొన్నారు. కర్ణాటక ఫలితాలనైనా చూసి కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని పొందేలా పాలన సాగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో జరగనున్న రెండు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారనే విశ్వాసాన్ని ఈర్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రజల మద్దతుతో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు. బ్యాలెట్ బాక్స్ అయినా ఈవీఎం బాక్స్ అయినా... ఓట్లు ఎక్కడ జరిగినా అంతిమ విజయం బీజేపీదే అని ధీమా వ్యక్తం చేశారు,

రాహుల్ గాంధీ పై ప్రజల విమర్శలు

దేశంలోని అన్ని ఎన్నికల్లో ఈవీఎంలను ట్యాంపర్ చేశారని, బ్యాలెట్ విధానంలోనే ఎలక్షన్స్ నిర్వహించాలని కాంగ్రెస్ ఇటీవల స్వరం పెంచింది. కానీ తాజాగా అదే పద్ధతిలో జరిగిన మీజ ఎన్నికల్లో ఆ పార్టీ ఘోరంగా ఓడిపోవడం దీజీూకి ఆయుధంగా మారింది.ూవీ మోదీ సహా ఆ పార్టీ నేతలంతా సెటైర్లతో విరుచుకు పడుతున్నారు. దీంతో కాంగ్రెస్ ఆత్మరక్షణలో పడిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈవీఎంలపై పోరులో ఇది పెద్ద ఎదురుదెబ్బేనని అంటున్నారు.

నెలలు నిండకముందే పుట్టిన చిన్నారులకు అండగా యశోదా

- మలక్‌పేట్‌లో లెవల్-3 NICU సేవలు తక్కువ బరువుతో పుట్టిన పసికందులకు ప్రాణవాయువు
- యశోదాలో అధునాతన నియోనేటాలజీ విభాగం
- పుట్టిన బిడ్డ పాలు తాగట్లేదా? శ్వాస ఆడట్లేదా? అయితే నిర్లక్ష్యం వద్దు - డాక్టర్ ప్రశాంత్ బాబు హెచ్చరిక
- నవజాత శిశువులకు 24 గంటల ప్రత్యేక రక్షణ కవచం
- మలక్‌పేట్ యశోదాలో అత్యాధునిక చికిత్స పసికందుల ప్రాణాలకు భరోసా
- యశోదా హాస్పిటల్ లెవల్-3 NICU విశేషాలు

దేవరకొండ / హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి: నెలలు నిండకముందే పుట్టిన, తక్కువ బరువుతో జన్మించిన, తీవ్ర అనారోగ్యంతో ఉన్న నవజాత శిశువులకు ఇక భయం అవసరం లేదు. అత్యాధునిక వైద్య సంరక్షణతో ప్రాణాలు నిలిపేందుకు మలక్‌పేట్ యశోదా ఆసుపత్రిలో లెవల్-III నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU)తో కూడిన ప్రత్యేక నియోనేటాలజీ సేవలు అందుబాటులోకి వచ్చాయి.ప్రముఖ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ అండ్ నియోనేటాలజిస్ట్ డా. బి. ప్రశాంత్ బాబు ఆధ్వర్యంలో ఈ సేవలు అందుతున్నాయని ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

పుట్టిన తొలి రోజులే కీలకం:

నెలలు నిండకముందే పుట్టిన శిశువులకు ప్రత్యేక పర్యవేక్షణ, శ్వాస సహాయం, పోషకాహార నిర్వహణ ఎంతో అవసరం. ఇటువంటి శిశువులకు సకాలంలో చికిత్స, నిరంతర పర్యవేక్షణ, బహుళ వైద్య విభాగాల సమన్వయంతో సంరక్షణ అందించేందుకు ఈ లెవల్-III NICUను అత్యాధునిక పరికరాలతో రూపొందించారు.

యశోదాలో అందుబాటులో ఉన్న సేవలు:

- అత్యంత ముందుగా పుట్టిన, తక్కువ బరువున్న శిశువులకు ప్రత్యేక సంరక్షణ
- శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శ్వాస వైఫల్యానికి అధునాతన చికిత్స
- నియోనేటల్ సెప్సిస్, తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు చికిత్స
- నవజాత శిశువుల కామెర్లకు ఇంటెన్సివ్ ఫొటోథెరపీ
- పుట్టుక సమయంలో ఆక్సిజన్ అందకపోవడం వల్ల వచ్చే సమస్యల నిర్వహణ
- పాలు తాగడంలో ఇబ్బంది, రక్తంలో చక్కెర తగ్గడం, ఉష్ణోగ్రత అస్థిరతకు చికిత్స
- ట్యూబ్ ద్వారా పాలు, నరాల ద్వారా పోషకాలు అందించే ప్రత్యేక పోషకాహార సహాయం

డాక్టర్ ప్రశాంత్ బాబు గారి సూచన:

"పుట్టిన తర్వాత తొలి రోజులు ప్రతి శిశువుకూ కీలకం. పాలు సరిగా తీసుకోకపోవడం, శ్వాసలో ఇబ్బంది, శరీర ఉష్ణోగ్రత అసాధారణంగా ఉండటం, అధిక నీరసం, మూర్ఛలు, కామెర్లు పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి" అని డాక్టర్ ప్రశాంత్ బాబు సూచించారు. ప్రతి శిశువు అవసరానికి అనుగుణంగా చికిత్సతో పాటు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్, తల్లిపాలు పట్టించడంలో సహాయం, డిశ్చార్జ్ అనంతర సంరక్షణపై మార్గదర్శకత్వం కూడా ఇస్తామన్నారు.

తల్లిదండ్రులు గమనించాల్సిన హెచ్చరిక లక్షణాలు:

పాలు తాగకపోవడం, శ్వాస ఇబ్బంది, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు, అధిక నీరసం, మూర్ఛలు, కామెర్లు పెరగడం వంటివి కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దని యాజమాన్యం సూచించింది.

ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ విద్యుత్ సహాయక బృందాలు

- ఎపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తికి డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సానుకూల స్పందన
- సిఎం రేవంత్ రెడ్డితో చర్చించి సహాయక బృందాలను పంపించేందుకు అధికారులకు ఆదేశాలు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 29: తుఫాన్ ప్రభావంతో విద్యుత్ వ్యవస్థ దెబ్బతిని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం మానవీయ దృక్పథంతో ముందడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎపి విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవిలు గురువారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు ఫోన్ చేసి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. తుఫాన్ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను చంద్రబాబు నాయుడు భట్టి విక్రమార్కకు వివరించారు. తుఫాన్ కారణంగా పంటలకు నష్టం వాటిల్లడంతో పాటు విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు 16 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వందల గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని వివరించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు విద్యుత్తు సిబ్బంది, యంత్రాలు అవసరమని పేర్కొంటూ తెలంగాణ ప్రభుత్వ సహాయాన్ని కోరారు. విద్యుత్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేసేందుకు టెక్నికల్ సహాయక బృందాలను, క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను త్వరగా పునరుద్ధరించేందుకు కావాలసిన యంత్రాలను సమకూర్చాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

సిఎం రేవంత్ రెడ్డితో చర్చించి విద్యుత్తు అధికారులకు డిప్యూటి సిఎం ఆదేశాలు

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సహకారం అందించడానికి సహయక బృందాలను పంపించాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు కోరిన విషయమై డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సిఎం రేవంత్ రెడ్డితో చర్చించిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు సహాయక బృందాలను పంపించాలని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఎన్ పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డిలను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిన సహాయాన్ని అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేలా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ తక్షణ చర్యలు చేపట్టారు. విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో పాల్గొనేందుకు ఎస్పీడీసీఎల్ ఉద్యోగులతో సహాయక బృందాలను సిద్ధం చేసి, ఈరోజు ఆంధ్రప్రదేశ్‌కు పంపించారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, లైన్ల మరమ్మతులు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల్లో ఈ బృందాలు సహకారం అందించనున్నాయి.

విపత్తు వేళ తెలుగు ప్రజలకు తెలంగాణ అండ

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రాంతీయ భేదాలకు అతీతంగా బాధితులకు అండగా నిలవాలనే మానవీయ దృక్పథంతో తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. చంద్రబాబు నాయుడు చేసిన విజ్ఞప్తికి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించడం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సోదరభావానికి, ప్రజల మధ్య ఉన్న ఆత్మీయ బంధానికి నిదర్శనంగా నిలుస్తోంది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి, ప్రజలకు సాధారణ జీవన పరిస్థితులను త్వరగా కల్పించేందుకు ఈ సహకారం దోహదపడనుంది.

మైనారిటీ మహిళల ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- **ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ముస్లిం సోదరీమణులకు కుట్టు మిషన్ల పంపిణీ**
- **మైనారిటీల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత**

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య్య: మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, తమ కాళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణం సాయిశివ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ, తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మైనారిటీ సోదరీమణులకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే సొంత నిధులతో ముస్లిం సోదరీమణులకు కుట్టు మిషన్లు అందజేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మరోసారి మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కుట్టు పనుల ద్వారా ఉపాధి పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు.

మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని, అన్ని రంగాల్లో వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మసీదుల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించామని పేర్కొన్నారు.

కబరస్తాన్‌కు ప్రహరీ గోడ.. బజార్లలో సీసీ రోడ్లు

దేవరకొండ పట్టణంలోని ముస్లిం సోదరులకు చెందిన కబరస్తాన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పట్టణంలోని ముస్లిం బజార్లతో పాటు అన్ని వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, ఇంకా అవసరమైన ప్రాంతాల్లో కూడా రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

బాలికల పాఠశాలలో ఉర్దూ మీడియం బోధనకు చర్యలు

దేవరకొండ బాలికల పాఠశాలలో ఉర్దూ మీడియం విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయినులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. మైనారిటీ విద్యార్థినులకు విద్యా అవకాశాలు మెరుగుపడేలా కృషి చేస్తామని, వారి భవిష్యత్తుకు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మైనారిటీ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యా సదుపాయాలను మెరుగుపరచడం, మౌలిక వసతులు అభివృద్ధి చేయడం వంటి అంశాల్లో నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహమ్మద్ రయీస్, ఆలంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, దూదిపాలా వేణుధర్ రెడ్డి, లోకసాని శ్రీధర్ రెడ్డి, ముచ్చర్ల గిరి, మహమ్మద్ నజీరోద్దీన్, అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం!

- **ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ**
- **రికార్డులు, మందుల నిల్వలు, వైద్య సేవలపై సమీక్ష.. గర్భిణులకు మెరుగైన సేవలందించాలని ఆదేశం.. నూతన సామాజిక ఆరోగ్య కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయాలని సూచన**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, ఆమనగల్లు: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించడంతోపాటు, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కళ్యాణ్ చక్రవర్తి ఆదేశించారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డా. దామోదర రాజనర్సింహ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

వైద్య రికార్డుల క్షుణ్ణ పరిశీలన

ఆసుపత్రిలోని హాజరు పట్టికలు, వివిధ వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను జిల్లా వైద్యాధికారి పరిశీలించారు. ఆసుపత్రి పర్యవేక్షకుడు డా. నాగరాజు, వైద్యాధికారి ఊర్మిళ, ఆరోగ్య విద్యాధికారి తిరుపతి రెడ్డి, జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డితో సమావేశమై వైద్య సేవల అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ఆసుపత్రిలో నమోదైన విషజ్వరాల కేసులు, రోగులకు అందించిన చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. జ్వరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, రోగుల ఆరోగ్య పరిస్థితులు, వైద్య సేవల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. గర్భిణుల నమోదు, అధిక ప్రమాద గర్భిణుల గుర్తింపు, గర్భిణుల పరీక్షల వివరాలకు సంబంధించిన రికార్డులతోపాటు ప్రయోగశాల, ఔషధాల పంపిణీ, టీకాల నిల్వలు, క్షయ, కుష్ఠు వ్యాధుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈ–ఆరోగ్యం, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, అంతర్జాల నమోదు వివరాలు, హెచ్‌పీవీ టీకా కార్యక్రమం, తల్లి–శిశు ఆరోగ్య సేవలు, బహిరంగ రోగుల విభాగం, ఆసుపత్రిలో చేరిన రోగుల వివరాలను తనిఖీ చేశారు. గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని సిబ్బందికి సూచించారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు

నిర్వహించి, అధిక ప్రమాద గర్భిణులను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందించాలని డా. కళ్యాణ్ చక్రవర్తి సూచించారు. ప్రసవ సేవలు, తల్లి–శిశు ఆరోగ్య సంరక్షణ, అత్యవసర వైద్య సేవలను మరింత మెరుగుపర్చాలని చెప్పారు. ప్రమాదాలకు గురైన వారికి తక్షణ చికిత్స అందించేలా వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని, గాయాలతో ఆసుపత్రికి వచ్చే వారికి అవసరమైన వైద్యం ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్న కేంద్రాలకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

కుక్క, పాము, కోతి కాటుకు మందులు అందుబాటులో ఉండాలి

ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఔషధాల నిల్వలను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి, ముఖ్యంగా కుక్క కాటు, పాము కాటు, కోతి కాటుకు సంబంధించిన టీకాలు, అవసరమైన మందుల నిల్వలపై ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు చికిత్స అందించేందుకు అవసరమైన మందులు, టీకాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వాటి నిల్వలు, వినియోగం, సరఫరా వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

చలికాలం నేపథ్యంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలు, శ్వాసకోశ సమస్యలు, ఇతర కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. జ్వర లక్షణాలతో వచ్చే రోగులను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ ఆధారంగా చికిత్స అందించాలని తెలిపారు. వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, వ్యక్తిగత ఆరోగ్య జాగ్రత్తలపై చైతన్యం కల్పించాలని చెప్పారు.

నూతన సామాజిక ఆరోగ్య కేంద్రం పనులు వేగవంతం చేయాలి

అనంతరం ఆమనగల్లులో నిర్మాణంలో ఉన్న నూతన సామాజిక ఆరోగ్య కేంద్రం భవన పనులను జిల్లా వైద్యాధికారి పరిశీలించారు. ఆసుపత్రి పర్యవేక్షకుడు డా. నాగరాజు, వైద్యాధికారి ఊర్మిళ, వైద్య సిబ్బందితో కలిసి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. అసంపూర్తిగా ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి, భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతన భవనం అందుబాటులోకి వస్తే స్థానిక ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు విధుల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యం

ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని డా. కళ్యాణ్ చక్రవర్తి సూచించారు. విధులకు ఆలస్యంగా హాజరుకావడం, రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి చర్యలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. సమయపాలన పాటిస్తూ, రోగుల సమస్యలను సానుకూలంగా విని, వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ తనిఖీలో ఆరోగ్య విద్యాధికారి తిరుపతి రెడ్డి, నర్సింగ్ అధికారులు జ్యోతి మేరీ, కృష్ణలీల, దేవేందర్, ప్రయోగశాల సాంకేతిక నిపుణుడు వేణు, వైద్య సిబ్బంది మునిరా, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ విద్యుత్ సహాయక బృందాలు

- **ఎపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తికి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సానుకూల స్పందన**
- **సిఎం రేవంత్ రెడ్డితో చర్చించి సహాయక బృందాలను పంపించేందుకు అధికారులకు ఆదేశాలు**

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 29: తుఫాన్ ప్రభావంతో విద్యుత్ వ్యవస్థ దెబ్బతిని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం మానవీయ దృక్పథంతో ముందడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎపి విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవిలు గురువారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు ఫోన్ చేసి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. తుఫాన్ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను చంద్రబాబు నాయుడు భట్టి విక్రమార్కకు వివరించారు. తుఫాన్ కారణంగా పంటలకు నష్టం వాటిల్లడంతో పాటు విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు 16 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వందల గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని వివరించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు విద్యుత్తు సిబ్బంది, యంత్రాలు అవసరమని పేర్కొంటూ తెలంగాణ ప్రభుత్వ సహాయాన్ని కోరారు. విద్యుత్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేసేందుకు టెక్నికల్ సహాయక బృందాలను, క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను త్వరగా పునరుద్ధరించేందుకు కావాలసిన యంత్రాలను సమకూర్చాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

సిఎం రేవంత్ రెడ్డితో చర్చించి విద్యుత్తు అధికారులకు

డిప్యూటీ సిఎం ఆదేశాలు

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సహకారం అందించడానికి సహాయక బృందాలను పంపించాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు కోరిన విషయమై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సిఎం రేవంత్ రెడ్డితో చర్చించిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు సహాయక బృందాలను పంపించాలని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఎన్ పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డిలను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిన సహాయాన్ని అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేలా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ తక్షణ చర్యలు చేపట్టారు. విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో పాల్గొనేందుకు ఎస్పీడీసీఎల్ ఉద్యోగులతో సహాయక బృందాలను సిద్ధం చేసి, ఈరోజు ఆంధ్రప్రదేశ్‌కు పంపించారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, లైన్ల మరమ్మతులు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల్లో ఈ బృందాలు సహకారం అందించనున్నాయి.

విపత్తు వేళ తెలుగు ప్రజలకు తెలంగాణ అండ?

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రాంతీయ భేదాలకు అతీతంగా బాధితులకు అండగా నిలవాలనే మానవీయ దృక్పథంతో తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. చంద్రబాబు నాయుడు చేసిన విజ్ఞప్తికి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించడం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సోదరభావానికి, ప్రజల మధ్య ఉన్న ఆత్మీయ బంధానికి నిదర్శనంగా నిలుస్తోంది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి, ప్రజలకు సాధారణ జీవన పరిస్థితులను త్వరగా కల్పించేందుకు ఈ సహకారం దోహదపడనుంది.

తుల్జాభవాని ఆలయ ప్రతిష్ఠకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భిల్యనాయక్‌కు ఆహ్వానం PA పల్లి మండలంలో నూతన తుల్జాభవాని ఆలయం

- **ప్రారంభోత్సవానికి సిద్ధం**

PA పల్లి / దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య్య : PAపల్లి మండలంలోని బాలాజీనగర్ గ్రామం పాలపాటితండాలో నూతనంగా నిర్మించిన తుల్జాభవాని ఆలయ విగ్రహ ప్రతిష్ఠ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మరియు దీ=వా పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ గారికి అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురిని శాలువాతో సత్కరించి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత వైభవంగా జరగనుందని, భక్తులు పెద్దఎత్తున తరలి రావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

హైదరాబాద్‌లో నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవం రిబ్బన్ కట్ చేసిన దేవరకొండ BRS నాయకులు

- **హయత్ నగర్‌లో ప్రజా కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం**
- **పాల్గొన్న BRS నేత వద్య్య రమేష్**
- **ప్రజలకు అందుబాటులో ప్రజా కేర్ ఆసుపత్రి**
- **ప్రారంభించిన వద్య్య రమేష్ వైద్య సేవలకు మరో కేంద్రం**
- **హయత్ నగర్‌లో ప్రజా కేర్ హాస్పిటల్**

హయత్ నగర్ / దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య్య: హైదరాబాద్‌లోని హయత్ నగర్‌లో నూతనంగా నిర్మించిన ప్రజా కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా BRS పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య్య రమేష్ గారు హాజరై రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని సౌకర్యాలను పరిశీలించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా కేర్ హాస్పిటల్ యాజమాన్యం వారు వద్య్య రమేష్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్య సభ్యులు విజయ్, రాజ్, రమేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్‌కు ఎంపికైన మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్

ప్రధాని మోదీ హాజరయ్యే ఏక్తా దివస్ వేడుకలకు దేవరకొండ నుంచి సర్పంచ్‌కు ప్రత్యేక ఆహ్వానం

- **గుజరాత్ ఏక్తా నగర్ వేడుకలకు మైనంపల్లి సర్పంచ్**
- **జిల్లా నుంచి 15 మంది ఎంపిక దేవరకొండ నియోజకవర్గానికి గర్వకారణం**
- **జాతీయ స్థాయి వేడుకలకు రాంసింగ్ నాయక్**

దేవరకొండ / మైనంపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య్య: రాష్ట్రీయ ఏక్తా దివస్ 2026 వేడుకలకు దేవరకొండ మండలం మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ ఎంపికయ్యారు. అక్టోబర్ 31న గుజరాత్ రాష్ట్రంలోని ఏక్తా నగర్ (కెవడియా)లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు హాజరుకానున్నారు. ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్ లక్ష్యంగా జరిగే ఈ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా దేవరకొండ నియోజకవర్గం నుంచి మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ గారు ఎంపికైనట్లు నోడల్ అధికారి, జిల్లా స్పోర్ట్స్ అధికారి వీణ అక్బర్ అలీ తెలిపారు. నల్లగొండ జిల్లా నుంచి మొత్తం 15 మంది ఈ వేడుకలకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాంసింగ్ నాయక్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ లు అభినందించారు.

పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

- **అధ్యాపకులకు దరఖాస్తులు పంపిణీ చేసిన ఎంజీఆర్**

హైదరాబాద్: మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఖైరతాబాద్ డివిజన్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడంపై బీఆర్ఎస్ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో అధ్యాపకులకు, స్థానిక పట్టభద్రులకు ఓటరు నమోదు దరఖాస్తు పత్రాలను ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి (ఎంజీఆర్) పంపిణీ చేశారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అధ్యాపకులు చొరవ తీసుకోవాలని, దరఖాస్తుల పంపిణీతో పాటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డివిజన్ అధ్యక్షుడు గజ్జల ఆనంద్, శామ్ గౌడ్, అభినవ్, నవీన్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డిగూడెంలో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట.. ఉచిత వైద్య శిబిరం

- సర్పంచ్ దివ్య గోవర్ధన్ చొరవతో స్టార్ ప్లస్ హాస్పిటల్ వైద్య సేవలు

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 28 । చేవెళ్ల నియోజకవర్గం : శంకర్‌పల్లి మండలం లక్ష్మారెడ్డిగూడెం గ్రామంలో స్టార్ ప్లస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సర్పంచ్ దివ్య గోవర్ధన్ చొరవతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వృద్ధులు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 50 ఏళ్లు పైబడిన వారికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసి వైద్యులు తగిన సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసి, వృద్ధాప్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలపై అవగాహన కల్పించారు. గ్రామస్తులకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో సర్పంచ్ దివ్య గోవర్ధన్ స్టార్ ప్లస్ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొని వైద్య బృందానికి సహకరించారు. గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఉచిత వైద్య,కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు.

ఉల్లెంగుల యాదగిరికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

- ప్రభుత్వానికి ప్రొఫెసర్ బాగయ్య విజ్ఞప్తి

భవిష్యత్తు ప్రజాపాలన /హిమాయత్ నగర్ : అత్యంత వెనుకబడిన బీసీ వర్గాలకు చెందిన నాయకుడు ఉల్లెంగుల యాదగిరికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలని బీసీ-ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ బాగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం హైదరాబాద్ హైదర్గూడా ఎన్ఎస్ఎస్‌లో సమితి నేత కడప శ్రీహరి తదితరులతో కలిసి మాట్లాడారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ సంయుక్త సమన్వయకర్తగా, మధ్యప్రదేశ్ ఓబీసీ సెల్ ఇన్‌చార్జ్‌గా, అఖిల్ భారతీయ ధోబీ సమాజ్ ఉపాధ్యక్షుడిగా బాతులు నిర్వర్తించారని గుర్తు చేశారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఇచ్చిన హామీని గౌరవిస్తూ ఉల్లెంగుల యాదగిరికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కేటాయించాలని కోరారు. అదేవిధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ముదిరాజులను బీసీడీ నుంచి బీసీ 'ఎ' లోకి చేర్చవద్దని డిమాండ్ చేశారు. సమావేశంలో సమితి నేతలు మేదర శ్రీనివాస్, లాలు నాయక్, కంటే రామచందర్, సత్య నారాయణ, డా. మురళీమోహన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు
'శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం' ఆహ్వాన పత్రిక అందజేత

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 29 : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆయన నివాసమైన ప్రజాభవన్‌లో 'శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం' ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 4న జరగనున్న సదర్ సమ్మేళన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. నవంబర్ 4వ తేదీన లోయర్ ట్యాంక్‌బండ్ వద్దగల ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 11:00 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎంకు వివరించారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు కార్పొరేటర్ శంకర్ యాదవ్, పాండు యాదవ్, ప్రసాద్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, రాజేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు
'శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం' ఆహ్వాన పత్రిక అందజేత

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 29: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆయన నివాసమైన ప్రజాభవన్‌లో 'శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం' ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 4న జరగనున్న సదర్ సమ్మేళన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. నవంబర్ 4వ తేదీన లోయర్ ట్యాంక్‌బండ్ వద్దగల ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 11:00 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎంకు వివరించారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు కార్పొరేటర్ శంకర్ యాదవ్, పాండు యాదవ్, ప్రసాద్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, రాజేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

ఎంపీ వద్దిరాజు లక్ష్మీదేవిపల్లిలో పట్టభద్రులను కలిసి
ఓట్లు నమోదు చేయించారు



హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 29 : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లిలో పట్టభద్రుల ఓట్లను నమోదు చేయించారు. శాసనమండలిలోని నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో ఓట్ల నమోదు ప్రక్రియ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జిగా ఉన్న ఎంపీ రవిచంద్ర గురువారం లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం స్టేజీ వద్ద స్వయంగా ఇల్లిల్లు తిరిగి పలువురు పట్టభద్రులను కలిసి వారి ఓట్లను నమోదు చేయించారు. ఎంపీ రవిచంద్ర పట్టభద్రులైన గృహిణుల చేత ఎన్నికల సంఘం జారీ చేసిన ఫారం -18ని పూర్తి చేయించి వారి పేర్లను నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట పార్టీ నాయకులు కొట్టి వెంకటేశ్వర రావు, భద్రు, బాలు,శ్రీను, రమేష్, గోపాల్, రాము,కన్ని,శివ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓట్ల దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎమ్మార్వోకు బిఆర్ఎస్ నేతల వినతి

భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి అక్టోబర్29: ఎం ఎల్ సి గ్రాడ్యుయేట్ ఓట్లకు అప్లై చేసిన దరఖాస్తులు ఆన్లైన్‌లో పెండింగ్ ఉండకుండా త్వరితగతిన పూర్తిచేయాలనీ కోరుతూ బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు.మండలంలోని వివిధ గ్రామాల నుండి గ్రాడ్యుయేట్లు పెద్ద ఎత్తున ఎం ఎల్ సి ఓట్లకు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తులు సకాలంలో పరిశీలించి ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నేతలు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసునూరి నవీన్ పాలకుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, పుస్కారి శ్రీనివాస రావు జనగామ జిల్లా మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్, పాలకుర్తి గ్రామ ఉపసర్పంచ్ గాదపాక కిరణ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

శంకర్‌పల్లి మండలంలో అభివృద్ధి పనులపై సమీక్ష

- వీబీ గ్రామీణ్ జీ, ఎల్‌నినో కార్యక్రమాల అమలుపై అధికారుల పరిశీలన

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 29 । చేవెళ్ల నియోజకవర్గం : శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయాన్ని అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సుభాషిని సందర్శించి వీబీ గ్రామీణ్ జీ పనులు, ఎల్‌నినో కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జలసిరి పథకం కింద చేపట్టాల్సిన పనులు, కూలీల సమీకరణ, ఇంకుడు గుంతల నిర్మాణం, పశువుల తొట్టెల ఏర్పాటు, మేట్ల నియామకం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయడం, సంబంధిత కార్యక్రమాల పురోగతిని సమీక్షించడం వంటి అంశాలపై దృష్టి సారించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్, ఎంపీవో గిరిరాజు, ఏపీవో నాగభూషణం, ఈసీ జనార్ధన్ రెడ్డి, టీఏ యాదయ్య, కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు.

ఢిల్లీలో ప్రారంభమైన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్
2026 కర్టెన్ రైజర్ కార్యక్రమం

- కార్యక్రమ వేదిక వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 29 : కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్.. హాజరైన పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు.. ప్రసంగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.. వివిధ రంగాల్లో హైదరాబాద్ సాధించిన విజయాలు, ప్రభుత్వం అందిస్తున్న మద్దతుపై ప్రజంటేషన్.. ప్రసంగిస్తున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు.. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా మేం పెట్టుకున్నాం.. మేం ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల్లో నాయకత్వ స్థానంలో ఉన్నాం.. డిఫెన్స్, ఏరో స్పేస్ రంగాల్లోనూ హైదరాబాద్ ముందు ఉంది. వచ్చే తరాలను నైపుణ్య శక్తిగా తీర్చిదిద్దేందుకు మా ముఖ్యమంత్రి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం.

దేవరకొండలో మల్లయ్య చాయ్ 2వ బ్రాంచ్ ప్రారంభం

- సందర్శించిన BRS నేత భీల్యా నాయక్
- వ్యాపారంలో మరో ముందడుగు
- 2వ బ్రాంచ్ ప్రారంభించిన ప్రముఖ టీ స్టాల్ నిర్వాహకుడు

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య : దేవరకొండ పట్టణంలో ప్రముఖ టీ స్టాల్ నిర్వాహకులు గాజుల మల్లయ్య గారు తమ వ్యాపారంలో మరో ముందడుగు వేశారు. పట్టణంలో (పాత గ్యాస్ ఆఫీసు) తుమ్మల మిల్లు ఎదురుగా నూతనంగా మల్లయ్య చాయ్ (టీ) 2వ బ్రాంచ్ హోటల్‌ను ఘనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నూతన చాయ్ హోటల్‌ను BRS పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ గారు సందర్శించారు. ఈ సందర్భంగా గాజుల మల్లయ్య గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 2వ బ్రాంచ్ విజయవంతంగా కొనసాగాలని, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం హోటల్‌లో చాయ్ తాగుతూ స్థానికులతో సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, చాయ్ ప్రియులు, అభిమానులు పాల్గొన్నారు.

పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ప్రకటన..

- పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి

ఎమ్మెల్యే యశస్విని

భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి అక్టోబర్29: పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకాంక్షించారు.

కొల్లురి లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించిన

మాజీ మంత్రి ఎర్రబెల్లి

భవిష్యత్ ప్రజాపాలన జనగాం జిల్లా అక్టోబర్29: దేవరుప్పుల మండల మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొల్లూరి సోమయ్య మాతృమూర్తి లక్ష్మమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వారి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,దేవరుప్పుల మండల బిఆర్ఎస్ నాయకులు,యువజన నాయకులు,గ్రామ నాయకులున్నారు.

శాశ్వత పరిష్కారం చూపండి

- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి శేరిలింగంపల్లి: తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి పరిధిలోని ఆదిత్యనగర్ కాలనీలో నివాస సముదాయాల మధ్య మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనను కలిసి వినతిపత్రం అందజేశారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సీతారామరాజు ఆధ్వర్యంలో కాలనీ ప్రతినిధులు కమిషనర్‌ను కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ పిల్లలు, వృద్ధుల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశం ఉందని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రత్యామ్నాయ స్థలాల్లో ఈ ఎస్టీపీలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల ప్రాథమిక హక్కులు, ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణమే ఈ నిర్మాణ పనులను నిలిపివేసి, శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ వినతిపై కమిషనర్ సృజన సానుకూలంగా స్పందిస్తూ, సమస్యను పరిశీలించి కాలనీవాసులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిత్యనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు వెంకటరెడ్డి, భరత్, సీతారామరాజు, మహేష్ యాదవ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ కమిటీలతో ప్రభుత్వ పాఠశాలల సమస్యలకు పరిష్కారం

- బాలికల విద్య, బాల్యవివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 29 । చేవెళ్ల నియోజకవర్గం : మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ కమిటీల మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని 19 పాఠశాలల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు హాజరయ్యారు. విద్యాహక్కు చట్టం, బాలికల విద్య, విద్యార్థుల సమస్యలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై అవగాహన కల్పించారు. ఎంఈఓ రవీందర్ రావు మాట్లాడుతూ కమిటీ చైర్మన్లు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని, బాలికలు చదువు మధ్యలో మానేయకుండా చూడటంతో పాటు బాల్యవివాహాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతుల సమస్యలను గుర్తించాలని తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులకు ధైర్యం కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని, టీనేజ్ విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఏపీఎం రవీందర్ మాట్లాడుతూ బడికి దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఎంవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ జె. భాస్కర్ మాట్లాడుతూ 6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్య అందించడం విద్యాహక్కు చట్టం ప్రధాన లక్ష్యమని వివరించారు. ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చూడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో 19 గ్రామాల కమిటీ చైర్మన్లు తమ పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షలు విధిస్తున్నారని, కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు యూనిఫాంలు ఇంకా అందలేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈఓ రవీందర్ రావు, ఏపీఎం రవీందర్, ఎంవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ జె. భాస్కర్, నాగమణి, టీ. మంగ, ఎం. మంగ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆత్మరక్షణకు 'వీరనారి' ఉచిత శిక్షణ శిబిరం

- శంకర్‌పల్లిలో మూడు నెలల పాటు శిక్షణ.. నవంబర్ 10లోపు పేర్ల నమోదు

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 29 । చేవెళ్ల నియోజకవర్గం : మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆత్మరక్షణ నైపుణ్యాలను అందించాలనే లక్ష్యంతో యువ శౌర్య సేన ఆధ్వర్యంలో శంకర్‌పల్లిలో మూడు నెలల ఉచిత 'వీరనారి' ఆత్మరక్షణ శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ లంటు యాదవ్ తెలిపారు. రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, కిత్తూరు చెన్నమ్మ, చాకలి ఐలమ్మ వంటి వీరనారీమణుల స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మహిళలు, యువతులు ఆపద సమయాల్లో తమను తాము రక్షించుకునేలా తీర్చిదిద్దడమే శిబిరం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 25 ఏళ్ల అనుభవం కలిగిన కరాటే మాస్టర్ ఆధ్వర్యంలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువతులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆత్మరక్షణలో భాగంగా ప్రమాదాలను ముందుగానే గుర్తించడం, అప్రమత్తంగా వ్యవహరించడం, అవసరమైన సమయంలో సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యమని వివరించారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి మహిళలో 'నేను నన్ను నేను రక్షించుకోగలను' అనే ఆత్మవిశ్వాసాన్ని నింపడమే వీరనారి శిక్షణ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఆసక్తి గల యువతులు, మహిళలు నవంబర్ 10వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు, పేర్ల నమోదుకు 9494827241, 9908075258, 9390123879 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పాలకుర్తి మండల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి

- అధికారులు-ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి.. ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి..

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి అక్టోబర్29: పాలకుర్తి మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో పాటు గ్రామాల ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండలంలోని గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు వంటి కీలక అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే గారు, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పాలకుర్తి మండలాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే గారు తెలిపారు. గ్రామస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో పాలకుర్తి మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఓటు నమోదు పై BRS నేత అవగాహన

- ప్రతి పట్టభద్రుడు నమోదు కావాలి దేవరకొండ నియోజకవర్గ పట్టభద్రులకు కీలక సూచన
- వెంటనే ఓటరుగా నమోదు చేసుకోండి
- ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది
- పట్టభద్రుల నమోదుకు వడ్త్య రమేష్ నాయక్

పిలుపు పట్టభద్రుల ఓట్లే మార్పుకు పునాది

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య పిలుపు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో దేవరకొండ నియోజకవర్గానికి చెందిన అర్హులైన పట్టభద్రులందరూ తప్పనిసరిగా పాల్గొని ఓటరుగా నమోదు చేసుకోవాలని దీ–రా పార్టీ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్ నాయక్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన ఆయుధమని, ముఖ్యంగా చదువుకున్న పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా విద్యావంతులైన ప్రతినిధులను ఎన్నుకోవడానికి, ప్రక్షాళన కలిగిన రాజకీయాలకు అవకాశం కలుగుతుందని అన్నారు. నల్గొండ – ఖమ్మం – వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న ఈ నమోదు ప్రక్రియ చాలా కీలకమని తెలిపారు. దేవరకొండ, చండంపేట, పెద్దఅడిశర్లపల్లి, చింతపల్లి, గుండ్లపల్లి, డిండి తదితర మండలాల్లో ఉన్న డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అర్హతలు & నమోదు విధానం:

1. నవంబర్ 1, 2026 నాటికి ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ పూర్తి చేసి ఉండాలి.
2. నియోజకవర్గంలో కనీసం 3 సంవత్సరాలుగా నివాసం ఉంటూ ఉండాలి.
3. నమోదు కోసం ceotserms2.telangana.gov.in/MLC/Form18.aspx అనే అధికారిక వెబ్ సైట్‌లో ఆన్ లైన్‌లో ఫారం–18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
4. డిగ్రీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఓటరు కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో జత చేయాలి.

చివరి తేదీ లోపు అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ పేరును నమోదు చేసుకుని, రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వడ్త్య రమేష్ నాయక్, విజ్ఞప్తి చేశారు. సందేహాల కోసం తమను సంప్రదించాలని కోరారు.

ఖానాపూర్ పీజీ వసతి గృహంలో అనుమానాస్పద మృతి

- బాత్రూమ్‌లో కుప్పకూలిన వ్యక్తి.. ఉదయం విగతజీవిగా గుర్తింపు

నార్సింగి పోలీస్ స్టేషన్, సైబరాబాద్

నార్సింగి, అక్టోబరు 29: హైదరాబాద్‌లోని ఖానాపూర్ ప్రాంతంలో ఓ పీజీ వసతి గృహంలో 42 ఏళ్ల వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తమిళనాడులోని తిరుచ్చిరాపల్లికి చెందిన చంద్రశేఖరన్ పొన్నుస్వామి (42) నియో స్టేజ్ పీజీలో నెల రోజులుగా ఉంటున్నాడు. మై హోమ్ గ్రావాలో నాణ్యతా పరీక్షల ఇంజినీర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. పోలీసుల ప్రాథమిక వివరాల ప్రకారం.. ఈ నెల 28న రాత్రి 8.30 గంటల సమయంలో మద్యం సేవించి వసతి గృహానికి వచ్చిన చంద్రశేఖరన్.. రాత్రి 11 గంటల సమయంలో బాత్రూమ్‌లోకి వెళ్లి తలుపు గడియ పెట్టుకున్నాడు. కొద్దిసేపటికే లోపల ఏదో పడిన శబ్దం రావడంతో గదిలోని సహచరుడు శ్రీనివాస్ తలుపు తట్టి పిలిచినా స్పందన లేదు. దీంతో వసతి గృహ నిర్వాహకుడు ప్రవీణ్, ఇతరులతో కలిసి తలుపు పగులగొట్టి చూడగా చంద్రశేఖరన్ నేలపై పడి ఉన్నాడు. అనంతరం అతడిని మంచంపై పడుకోబెట్టారు. ఆ సమయంలో స్పృహలోకి వచ్చినట్లు సమాచారం. గురువారం ఉదయం 8 గంటల సమయంలో శ్రీనివాస్ నిద్రలేచి చూడగా చంద్రశేఖరన్ మృతి చెంది ఉన్నాడు. వెంటనే వసతి గృహ నిర్వాహకులు అంబులెన్సుకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న వైద్య సిబ్బంది అతడు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు అక్కడ పరిశీలన జరిపి కేసు నమోదు చేశారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. పోస్టుమార్టం నివేదిక, పోలీసుల దర్యాప్తు అనంతరం మరణానికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశముంది.

నిమ్స్ ఎక్స్‌పాన్షన్ ప్రాజెక్ట్, గోషామహల్‌లో నిర్మిస్తున్న ఉస్మానియా జనరల్ హాస్పిటల్ నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 29 : ఈ రెండు కీలక ప్రాజెక్టుల నిర్మాణ పనుల పురోగతిపై గురువారం సెక్రటేరియట్‌లో మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టుల కింద ఇప్పటివరకు చేపట్టిన నిర్మాణ పనుల పురోగతి, తదుపరి చేపట్టాల్సిన పనులపై మంత్రి అధికారులతో చర్చించారు. గోషామహల్‌లో ఉస్మానియా జనరల్ హాస్పిటల్ నూతన భవన నిర్మాణ పనులు 23 శాతం పూర్తయ్యాయని, నిమ్స్ ఎక్స్‌పాన్షన్ ప్రాజెక్ట్‌లో భాగంగా భవన

నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఈ రెండు ప్రాజెక్టులు కీలక పాత్ర పోషించనున్నాయని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్ణీత ప్రణాళిక ప్రకారం పనులు ముందుకు సాగేలా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో వ్యవహరిస్తూ, నిర్మాణ సమయంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్యరంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్య మిస్తోందని, కీలకమైన ఈ ప్రాజెక్టుల నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ గౌరవ్ ఉప్పల్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కాసాల సుధాకర్ జన్మదిన వేడుకలు

- జేపీ నగర్ డివిజన్ సింపోనీ గేట్‌వే కమ్యూనిటీలోని స్వగృహంలో ఘన సన్మానం
- గోనెమ్మ బస్తీ మున్నూరు కాపు సంఘం సభ్యులు, కాసాల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలు

పటాన్‌చెరు: జేపీ నగర్ డివిజన్ పరిధిలోని సింపోనీ గేట్‌వే కమ్యూనిటీలో కాసాల సుధాకర్ స్వగృహంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోనెమ్మ బస్తీ మున్నూరు కాపు సంఘం సభ్యులు, కాసాల వారి కుటుంబ సభ్యులు కలిసి ఈ వేడుకలను ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాసాల సుధాకర్‌కు ఘన స్వాగతం పలికి, శాలువా కప్పి, గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గోనెమ్మ బస్తీ మున్నూరు కాపు సంఘం సభ్యులు ప్రత్యేకంగా సుధాకర్ స్వగృహానికి చేరుకుని ఆయనను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కాసాల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు సైతం ఈ వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాసాల సుధాకర్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని స్వగృహానికి విచ్చేసి, తనను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన గోనెమ్మ బస్తీ మున్నూరు కాపు సంఘం సభ్యులకు, కాసాల వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై అభిమానంతో వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మున్నూరు కాపు సంఘం సభ్యులు, కాసాల కుటుంబ సభ్యులు కలిసి నిర్వహించిన ఈ వేడుకలు సోదరభావం, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచాయి. స్వగృహంలో కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఒకచోట చేరి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో గోనెమ్మ బస్తీ మున్నూరు కాపు సంఘం సభ్యులు, కాసాల వారి కుటుంబ

సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు తదితరులు పాల్గొని కాసాల సుధాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల అటానమస్ కరీంనగర్ డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్

నూతన కార్యవర్గ అసోసియేషన్ గురువారం రోజున ఏర్పరచుకొని సభ్యులను ఎన్నుకొన్నారు

కరీంనగర్ : అసోసియేషన్ అధ్యక్షుడిగా ముద్దసాని మహేందర్ ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి, ఉపాధ్యక్షులుగా ఏ మల్లేశం, కోశాధికారిగా పి చైతన్య, ముఖ్య సలహాదారులుగా పోకల నాగయ్య, బుంగ తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా బి రాజు ఇ. సమత రిప్లిక భోజన ఎన్నికయ్యారు అధ్యక్షుడు మాట్లాడుతూ డిగ్రీ గెస్ట్ అధ్యాపకుల సమస్యలు తీర్చడంలో మా నూతన కమిటీ పని చేస్తుందని తెలిపారు. ఈ నూతన కమిటీని ఉన్నత విద్యాశాఖ JAC అధ్యక్షులు కడారి సురేందర్ రెడ్డి గారు అభినందించారు.

మల్లన్న సాగర్‌ను కూల్చేందుకు రేవంత్ ప్రభుత్వం కుట్ర..

కట్టకు 150 మీటర్లలోనే అర్ధరాత్రి వేళ అక్రమ బ్లాస్టింగ్స్: మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

- **మూసీ సుందరీకరణ నీళ్ల కోసం ఎలాంటి అనుమతులు లేకుండా మల్లన్న సాగర్ కట్ట సమీపంలోనే 20 మీటర్ల లోతున అడ్డగోలు బ్లాస్టింగ్స్ చేస్తుండటంతో అదురుతున్న రిజర్వాయర్ కట్ట, పెరుగుతున్న సీపేజీ.**
- **కట్టకు 400 మీటర్ల లోపు ఎలాంటి పేలుళ్లు జరపకూడదన్న ఇరిగేషన్ నిబంధనలను తుంగలో తొక్కి, కేవలం 150 మీటర్ల దూరంలోనే భారీ బ్లాస్టింగ్స్ చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది?**
- **బ్లాస్టింగ్ ధాటికి కిలోమీటర్ దూరంలోని తిప్పారం గ్రామంలో నెర్రెలు బారిన ఇండ్లు.. పనులు ఆపాలని ఇరిగేషన్ అధికారులు లేఖ రాసినా బేఖాతరు చేసిన జలమండలి అధికారులు.**
- **ఎస్ఐ, సీఐ, డీఎస్పీ, సీపీ, రెవెన్యూ అధికారులకు ఫోన్ చేస్తే ఎవరికీ పర్మిషన్ ఇచ్చినట్టు తెలియదంటున్నారు.. మరి అర్ధరాత్రి వేళ ఈ దొంగ బ్లాస్టింగ్స్ ఎవరి అండతో జరుగుతున్నాయి?**
- **భూసేకరణలోనూ దళిత అసైన్డ్ రైతులకు ద్రోహం.. కలెక్టర్, గజ్వేల్ ఆర్డీవో రైతులను బెదిరించి రూ. 10 లక్షలే ఇచ్చారు, 2013 చట్టం ప్రకారం ఎకరాకు కనీసం రూ. 20 లక్షలు ఇవ్వాల్సిందే.**
- **తక్షణమే అక్రమ బ్లాస్టింగ్స్ ఆపి, బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి. ఏజెన్సీపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నాం.**

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 29 : సిద్దిపేట జిల్లా తిప్పారం గ్రామం వద్ద మల్లన్న సాగర్ రిజర్వాయర్ కట్ట సమీపంలో పైప్‌లైన్లు, పంప్‌హౌస్ నిర్మాణం కోసం జలమండలి అనధికారికంగా భారీ బ్లాస్టింగ్స్ చేస్తుండటంతో రిజర్వాయర్ కట్ట దెబ్బతినే ప్రమాదం ఉందని, గ్రామంలో ఇండ్లు కూలిపోతున్నాయని తిప్పారం గ్రామస్తులు.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు కి ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల సమాచారంతో హరీశ్ రావు ఈరోజు మల్లన్న సాగర్ వద్దకు చేరుకుని రిజర్వాయర్ కట్టను, అక్రమ బ్లాస్టింగ్స్ జరుగుతున్న ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించారు.హరీశ్ రావు వెంట దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, బక్కి వెంకటయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, తిప్పారం గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మల్లన్న సాగర్ కట్ట వద్ద మాజీ మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి నుంచీ కుట్రలు చేస్తోందన్న విషయం ఇక్కడి పరిస్థితులను చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. గతంలో మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగిపోవడం వెనుక కూడా బ్లాస్టింగ్ జరిగిందా అనే అనుమానాలు ప్రజల్లో బలంగా ఉన్నాయి. ఆనాడు ఇంజినీర్లు కూడా బ్లాస్టింగ్ జరిగిందని ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందే. నిన్న తిప్పారం గ్రామ సర్పంచ్ భద్రప్ప నాకు ఫోన్ చేసి.. అన్నా, మల్లన్న సాగర్ ప్రాజెక్టు దగ్గర మా గ్రామం పక్కనే కట్టకు కేవలం 100 నుంచి 200 మీటర్ల దూరంలోనే రాత్రిపూట చీకట్లో దొంగచాటుగా పెద్ద ఎత్తున బ్లాస్టింగ్స్ చేస్తున్నారు. దీనివల్ల మల్లన్న సాగర్ కట్ట అదురుతోంది. కిలోమీటర్ దూరంలో ఉన్న మా ఊర్లో ఇండ్లు నెర్రెలు బారి కూలిపోతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్ కోసం గ్రామ పంచాయతీ నుంచి పర్మిషన్ ఇవ్వాలని తన మీద తీవ్ర ఒత్తిడి తెచ్చారని ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నం చేసినా తాను పర్మిషన్ ఇవ్వలేదని సర్పంచ్ భద్రప్ప గారు స్పష్టంగా చెప్పున్నారు. హైదరాబాద్ మూసీ సుందరీకరణ కోసం మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకుపోవడానికి ఇక్కడ సంపు, పంప్ హౌస్ కట్టాలని పనులు చేస్తున్నారు. మూసీ సుందరీకరణకు నీళ్లు తీసుకుపోండి, కానీ పనులు చేయడానికి ఒక పద్ధతి, నియమ నిబంధనలు ఉండాలి కదా.. ఇరిగేషన్ నిబంధనల ప్రకారం రిజర్వాయర్ కట్టను ఆనుకుని ఇలాంటి పనులు చేయకూడదు. మల్లన్న సాగర్ కట్ట ఎత్తు 40 మీటర్లు. నిబంధనల ప్రకారం కట్ట ఎత్తుకు 10 రెట్ల దూరం.. అంటే 400 మీటర్ల దూరం వరకు ఎలాంటి బ్లాస్టింగ్స్ గానీ నిర్మాణాలు గానీ చేయకూడదు. ఆ 400 మీటర్ల అవతల కూడా ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ శాఖల అనుమతితో

కేవలం కంట్రోల్డ్ బ్లాస్టింగ్ మాత్రమే చేయాలి. కానీ ఇక్కడ కట్ట నుంచి కేవలం 150 మీటర్ల లోపలనే.. ఇరిగేషన్ శాఖ, పోలీస్ శాఖ, గ్రామ పంచాయతీ అనుమతులు ఏవీ లేకుండా డైరెక్ట్‌గా జిలెటిన్ స్టిక్స్ పెట్టి గత రెండు మూడు నెలలుగా అడ్డగోలుగా పెద్ద పెద్ద బండలను పేల్చివేస్తున్నారు. దాదాపు అర కిలోమీటర్ నుంచి కిలోమీటర్ పొడవునా, 16 నుంచి 20 మీటర్ల లోతున తవ్వి టన్నుల కొద్దీ బండరాళ్లను గుట్టలు గుట్టలుగా కుప్పలు పోశారు. ఈ భారీ పేలుళ్ల ధాటికి ఇక్కడి నుంచి ముప్పావు కిలోమీటర్, కిలోమీటర్ దూరంలో ఉన్న తిప్పారం గ్రామంలో అనేక ఇండ్లు నెర్రెలు బారాయి. రాత్రిపూట పడుకుంటే మట్టి పెళ్లలు విరిగి మీద పడుతున్నాయని, పేలుళ్ల తీవ్రతకు ఇంట్లో మంచాలు ఎగిరి పడుతున్నాయని, బోర్లు, గిన్నెలు కింద పడుతున్నాయని గ్రామస్తులు చెప్తున్నారు. కిలోమీటర్ దూరంలో ఉన్న గ్రామంలోనే ఇండ్లు కూలిపోతుంటే.. కేవలం 150 మీటర్ల దూరంలో ఉన్న మల్లన్న సాగర్ కట్ట పరిస్థితి ఏమిటి? ఇక్కడ పనిచేసే గ్రామ రైతులు, కూలీలు, గొర్రెలు కాసే శంభులింగం, బాలయ్య, సాయిలు తదితరులు చెప్పున్న మాటలు వింటుంటే ఆందోళన కలుగుతోంది. గతంలో ఎప్పుడూ లేనిది ఈ బ్లాస్టింగ్స్ జరిగిన తర్వాత కట్ట పక్క నుంచి సీపేజీ పెరిగి నీళ్లు బయటకు లీక్ అవుతున్నాయని, పేలుళ్ల ధాటికి కట్ట పక్కన ఉండే రాళ్లు అర్ధ గజం మేర ఎగిరిపడి కూలిపోయాయని, కట్ట అదిరి కుంగినట్లు అనిపిస్తోందని ప్రత్యక్ష సాక్షులైన గ్రామస్తులు చెప్తున్నారు. అసలు ఇంత పెద్ద ఎత్తున బ్లాస్టింగ్స్ జరగడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారని నేను ఇక్కడి నుంచే పోలీస్ అధికారులకు ఫోన్ చేసి అడిగాను. కుక్కునూరుపల్లి ఎస్ఐ కి ఫోన్ చేస్తే పర్మిషన్ ఇచ్చినట్టు నాకు గుర్తులేదు సార్ అంటున్నారు. వాస్తవానికి నెల రోజుల క్రితమే సర్పంచ్ ఎస్ఐకి ఫోన్ చేసి ఊర్లో ఇండ్లు దెబ్బతింటున్నాయని చర్యలు తీసుకోవాలని కోరినా పట్టించుకోలేదు. తొగుట సీఐ కి ఫోన్ చేస్తే నేను కొత్తగా వచ్చాను, నా నోటీసులో లేదు అన్నారు. డీఎస్పీ కి ఫోన్ చేస్తే దరఖాస్తు పెట్టారు గానీ పర్మిషన్ వచ్చిందో లేదో నాకు తెలవదు, సీపీ కి తెలుస్తుంది అన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ కి ఫోన్ చేస్తే నాకు ఐడియా లేదు సార్, వెరిఫై చేస్తాను అన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫోన్ చేసి ప్రశ్నిస్తే.. సార్, ఏ అనుమతి లేకుండా బ్లాస్టింగ్స్ చేయొద్దని, వెంటనే పనులు ఆపేయాలని మేము అధికారులకు లేఖ రాశాం. కానీ వాళ్లు మా మాట పట్టించుకోకుండా బ్లాస్టింగ్స్ చేసుకుంటూ పోతున్నారు, మేమేం చేయాలి అని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులను అడిగితే మాకు అసలు ఐడియానే లేదంటున్నారు. ఇరిగేషన్ అనుమతి లేదు, పోలీస్ పర్మిషన్ లేదు, రెవెన్యూకు తెలియదు, గ్రామ పంచాయతీ తీర్మానం లేదు.. మరి ఎవరి అండతో అర్ధరాత్రి వేళ ఈ దొంగ బ్లాస్టింగ్స్ చేస్తున్నారు? ఇవన్నీ చూస్తుంటే మల్లన్న సాగర్ ప్రాజెక్టును దెబ్బతీయడానికి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కుట్ర చేస్తోందన్న బలమైన అనుమానాలు కలుగుతున్నాయి. మల్లన్న సాగర్ అనేది యాదాద్రి, మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో పాటు 16,23,000 ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్‌తో సహా 10 జిల్లాలకు తాగునీరు అందించే వరప్రదాయని లాంటి ప్రాజెక్టు. కేవలం చిల్లర రాజకీయాల కోసం ఇంతటి మహత్తర ప్రాజెక్టుపై కుట్ర చేయడం దుర్మార్గం. మరోవైపు ఇక్కడ 60 ఎకరాల భూసేకరణలోనూ కలెక్టర్, గజ్వేల్ ఆర్డీవో రైతులను బెదిరించి, భయభ్రాంతులకు గురిచేసి తీవ్ర అన్యాయం చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పట్టా రైతులకైనా, అసైన్డ్ రైతులకైనా ఒకే విధమైన పరిహారం ఇవ్వాలి. పెరిగిన రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం మూడింతలు చెల్లించాలి. కానీ ఇక్కడ పట్టా రైతులకు ఒక రేటు, ఎస్సీ అసైన్డ్ రైతులకు మరో రేటు ఇచ్చి వివక్ష చూపారు. ఇచ్చే 10 లక్షలు తీసుకోకపోతే అవి కూడా రావు, భూములు గుంజుకుంటాం అని కలెక్టర్, ఆర్డీవో బెదిరించి బలవంతంగా సంతకాలు పెట్టించుకున్నారని రైతులు వాపోతున్నారు. కలెక్టర్, ఆర్డీవో తక్షణమే భూసేకరణ పరిహారంపై రివ్యూ చేయాలి. 2013 చట్టం ప్రకారం అసైన్డ్, పట్టా అనే తేడా లేకుండా ప్రతి రైతుకూ ఎకరాకు కనీసం రూ. 20 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ప్రత్యక్ష పోరాటానికి దిగుతుంది. మల్లన్న సాగర్ భద్రతపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఇప్పుడే బహిరంగ లేఖ రాసి విడుదల చేస్తున్నాం. మంత్రి తక్షణమే స్పందించి ఈ అక్రమ బ్లాస్టింగ్స్‌పై రివ్యూ చేయాలి, నిపుణులైన ఇంజినీర్లతో కట్టను పరిశీలించి భద్రతా చర్యలు చేపట్టాలి. తక్షణమే ఈ బ్లాస్టింగ్ పనులను నిలిపివేయాలి. తిప్పారం సర్పంచ్, గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు వెంటనే నమోదు చేసి, అక్రమ బ్లాస్టింగ్స్ చేసిన కాంట్రాక్టర్, ఏజెన్సీపై నాన్-బెయిలబుల్ కేసులు పెట్టాలి. అనుమతులు లేకుండా పనులు చేయించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. బ్లాస్టింగ్స్ వల్ల తిప్పారం గ్రామంలో దెబ్బతిన్న ఇండ్లను మేము ఇప్పుడు వెళ్లి పరిశీలిస్తున్నాం. ఇండ్లు నష్టపోయిన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి కొత్త ఇండ్లు కట్టించి ఇవ్వాలి. మల్లన్న సాగర్ కట్టకు ఏ చిన్న నష్టం జరిగినా దానికి పూర్తి బాధ్యత జలమండలీ అధికారులదేనని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణపై

కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాతో ప్రత్యేక సమావేశం

- **ఖేలో ఇండియా గేమ్స్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి- కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయా**
- **క్రీడాకారులకు ప్రపంచస్థాయి సదుపాయాలు కల్పించాలి.. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా పూర్తి చేయాలి**
- **ఖేలో ఇండియా గేమ్స్ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని కోరిన మంత్రి వాకిటి శ్రీహరి**
- **క్రీడా రంగంలో తెలంగాణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా కార్యాచరణ**

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 29 : తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా గేమ్స్ విజయవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఏర్పాట్లు, కార్యాచరణ ప్రణాళికపై కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాతో న్యూఢిల్లీలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని, రాష్ట్రంలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను కేంద్ర మంత్రితో చర్చించారు. తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, దేశవ్యాప్తంగా క్రీడాకారులు, క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయా సూచించారు. ఈ జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నిర్ణీత సమయంలో అవసరమైన ఏర్పాట్లన్నింటినీ పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

క్రీడల నిర్వహణకు పకడ్బందీ ప్రణాళిక

ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణ అనేది కేవలం క్రీడా పోటీలకే పరిమితం కాకుండా, రాష్ట్ర క్రీడా సామర్థ్యాన్ని దేశానికి పరిచయం చేసే గొప్ప అవకాశమని ఈ సందర్భంగా చర్చించారు. క్రీడా వేదికల సిద్ధత, మౌలిక సదుపాయాల కల్పన, క్రీడాకారులకు వసతి, రవాణా, భద్రత, వైద్య సదుపాయాలు, సాంకేతిక ఏర్పాట్లు, పోటీల నిర్వహణకు అవసరమైన సిబ్బంది సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర మంత్రి సూచించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో క్రీడాకారులు, కోచ్‌లు, సహాయక సిబ్బంది, అధికారులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. క్రీడాకారులు తమ ప్రతిభను పూర్తిస్థాయిలో ప్రదర్శించేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు, పోటీల నిర్వహణలో పారదర్శకత, సమయ పాలన, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఖేలో ఇండియా ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రిని ఆహ్వానించాలి-వాకిటి శ్రీహరి

ఈ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాను ప్రత్యేకంగా కోరుతూ, తెలంగాణలో జరగనున్న ఖేలో ఇండియా గేమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి ప్రారంభోత్సవానికి హాజరైతే ఖేలో ఇండియా గేమ్స్‌కు మరింత జాతీయ ప్రాధాన్యత లభిస్తుందని, దేశవ్యాప్తంగా యువ క్రీడాకారులకు స్ఫూర్తి కలుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. క్రీడలను ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అనుగుణంగా తెలంగాణలోనూ క్రీడా సంస్కృతిని మరింత విస్తరించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఖేలో ఇండియా గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి క్రీడా రంగంలో జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న క్రీడా మౌలిక సదుపాయాలను దేశానికి పరిచయం చేసే అవకాశం లభిస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు.

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ప్రజెంటేషన్

ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణ కోసం తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ రూపొందించిన సమగ్ర ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర మంత్రికి వివరించారు. క్రీడల నిర్వహణకు సంబంధించి రూపొందించిన కార్యాచరణ, క్రీడా వేదికల సన్నద్ధత, అవసరమైన మౌలిక సదుపాయాలు, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, క్రీడాకారులకు కల్పించాల్సిన సదుపాయాలు తదితర అంశాలను ప్రజెంటేషన్‌లో వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర క్రీడల శాఖ సూచనలకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లను మరింత పటిష్టం చేసుకోవడం, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగడం, ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుంటోందని, క్రీడల నిర్వహణలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ క్రీడాకారులకు మెరుగైన అనుభవాన్ని అందించేందుకు కృషి చేస్తోందని ఈ సందర్భంగా అధికారులు వివరించారు.

తెలంగాణ యువతలో క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం

ఖేలో ఇండియా వంటి జాతీయ స్థాయి క్రీడా పోటీలు రాష్ట్రంలోని యువతకు తమ ప్రతిభను చాటుకునేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, వారికి తగిన శిక్షణ, ప్రోత్సాహం, అవసరమైన సదుపాయాలు అందించేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు దోహదపడతాయి. తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే క్రీడాకారులను తయారు చేయడం వంటి లక్ష్యాల సాధనకు ఖేలో ఇండియా గేమ్స్ ఒక కీలక అవకాశంగా నిలవనున్నాయి. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అవకాశాలు, ప్రతిభావంతులైన యువతకు తగిన ప్రోత్సాహం కల్పించడం ద్వారా తెలంగాణను క్రీడా రంగంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ ప్రత్యేక సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కేంద్ర క్రీడల శాఖతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం సమష్టి కృషితో ఖేలో ఇండియా గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేశారు. తెలంగాణ లో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణను రాష్ట్ర ప్రతిష్టకు ప్రతీకగా నిలిపి,యువ క్రీడాకారులకు గొప్ప అవకాశాలను కల్పించడంతో పాటు, దేశ క్రీడా రంగంలో తెలంగాణ పాత్రను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

గ్రాడ్యుయేట్ ఓటు నమోదుపై BRS నేత అవగాహన

ప్రతి పట్టభద్రుడు నమోదు కావాలి

- **దేవరకొండ నియోజకవర్గ పట్టభద్రులకు కీలక సూచన**
- **వెంటనే ఓటరుగా నమోదు చేసుకోండి ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది**
- **పట్టభద్రుల నమోదుకు భీల్యా నాయక్ పిలుపు**

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య: తెలంగాణ రాష్ట్రంతో పాటు దేవరకొండ నియోజకవర్గానికి చెందిన అర్హులైన పట్టభద్రులందరూ గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని BRS పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగానే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు కోసం ceot-serms2.telangana.gov.in/MLC/Form18.aspx వెబ్ సైట్‌లో ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. అర్హతలు, అవసరమైన పత్రాలు, దరఖాస్తు చివరి తేదీ వంటి వివరాలను అధికారిక ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పిల్లలకు తలలో పేలు ఎలా ఏర్పడుతాయి.. తొలగేందుకు ఏం చేయాలి..?

పిల్లలకు తలలో పేలు ఉండటం అపరిశుభ్రతకు సంకేతం కాదని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పేలు ఉన్న పిల్లలను అవమానించడం, పాఠశాలకు రాకుండా చేయడం వల్ల వారిలో అనవసరమైన ఆందోళన, చిన్నచూపు ఎదురవుతాయని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, ప్రీ-స్కూల్‌లలో చదివే పిల్లల్లో తల పేలు ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి మనుషుల తలపై మాత్రమే జీవిస్తూ, తల చర్మాన్ని కుట్టి రక్తాన్ని ఆహారంగా తీసుకుంటాయి.

ఈ లక్షణాలు కనిపిస్తుంటే..

పిల్లలు తరచూ తల గోక్కుంటుంటే పేలు ఉన్నాయేమో పరిశీలించాలి. పేల లాలాజలానికి శరీరం స్పందించడం వల్ల దురద వస్తుంది. గతంలో పేలు లేని పిల్లల్లో ఈ స్పందన ఏర్పడడానికి నాలుగు నుంచి ఆరు వారాలు పడుతుంది. అందువల్ల దురద మొదలయ్యే సమయానికి తలలో పేలు కొంతకాలంగా ఉండే అవకాశం ఉంది. పేలు వేగంగా కదులుతూ వెలుతురును తప్పించుకుంటాయి కాబట్టి వాటిని గుర్తించడం కష్టమవుతుంది. చెవుల వెనుక, మెడ వెనుక భాగంలో వెంట్రుకలను జాగ్రత్తగా పరిశీలించాలి.

వైద్య చికిత్స అవసరం..

పేలను తొలగించేందుకు పలు చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. పిల్లల వయస్సును బట్టి పెర్మెత్రిన్ లోషన్, పైరెత్రిన్స్ కలిగిన షాంపూ, ఐవర్‌మెక్టిన్ లోషన్ వంటి మందులను వైద్యుల సూచన మేరకు ఉపయోగించవచ్చు. కొన్ని మందులు జీవించి ఉన్న పేలను చంపినా గుడ్లను పూర్తిగా నాశనం చేయలేవు. అందువల్ల మందు వాడిన తర్వాత సన్నని దంతాలున్న దువ్వెనతో వెంట్రుకలను జాగ్రత్తగా దువ్వి పేలు, గుడ్లను తొలగించాలి.

జాగ్రత్తలు పాటించాలి..

పేలు తల నుంచి బయటపడిన తర్వాత సాధారణంగా 48 గంటలకు మించి జీవించలేవు. అయినప్పటికీ, గత రెండు రోజుల్లో పిల్లల తలకు తగిలిన దుస్తులు, పరుపులు, టోపీలు, బొమ్మలను వేడి నీటితో ఉతికి అధిక వేడితో ఆరబెట్టాలి. ఫర్నిచర్, తివాచీలను శుభ్రం చేయాలి. ఉతకలేని



వస్తువులను రెండు వారాల పాటు ప్లాస్టిక్ సంచుల్లో ఉంచాలి. పాఠశాలల్లో పేలు ఉన్న పిల్లలను ఇంటికి పంపించడం లేదా గుడ్లు కనిపించాయనే కారణంతో తరగతులకు దూరంగా ఉంచడం అవసరం లేదని అమెరికన్ పీడియాట్రిక్స్ అకాడమీ, వ్యాధి నియంత్రణ సంస్థ వంటి ఆరోగ్య సంస్థలు సూచిస్తున్నాయి. చికిత్స ప్రారంభించినప్పటికీ పిల్లలు పాఠశాలకు వెళ్లవచ్చని, అయితే తలలు దగ్గరగా తగలకుండా ఉండడం, టోపీలు, దువ్వెనలు, తువాలు వంటి వస్తువులను పంచుకోకపోవడం అవసరమని చెబుతున్నాయి.

చిరుధాన్యాలతో చేసినంత మాత్రాన చిరుతిళ్లు ఆరోగ్యకరమేనా.. నిపుణులు ఏమంటున్నారు..?

పండుగల సమయంలో సంప్రదాయ వంటకాలతోపాటు చిరుధాన్యాలతో చేసిన వంటకాలు, అవకాడోతో తయారుచేసిన ఆహార పదార్థాలు, కాల్చిన చిరుతిళ్లు, గాలి వేడితో వేయించే వంటకాలకు ఆదరణ పెరుగుతోంది. గుల్గులే, గుజియా, ఇంట్లో తయారుచేసే తీపి పదార్థాలు, నమక్‌పారే వంటి సంప్రదాయ వంటకాలు పండుగల ఆనందంతోపాటు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేస్తాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలనే అవగాహన పెరగడంతో, రుచిని తగ్గించకుండా తక్కువ నూనెతో, పోషకాలు ఎక్కువగా ఉండే పదార్థాలతో వంటకాలను రూపొందించేందుకు చాలామంది ఆసక్తి చూపుతున్నారు.

చిరుధాన్యాలు ఉంటే ఆరోగ్యకరమేనా..

చిరుధాన్యాల్లో పీచు పదార్థం, ఖనిజాలు వంటి పోషకాలు ఉంటాయి. శుద్ధి చేసిన ధాన్యాల స్థానంలో తృణధాన్యాలను ఎంచుకోవడం వల్ల ప్రయోజనాలు ఉంటాయి. కానీ చిరుధాన్యాలతో తయారుచేసిన డిమ్‌సమ్ లేదా ఇతర అల్పాహారాలు అన్నీ తప్పనిసరిగా ఆరోగ్యకరమైనవని చెప్పలేం. వాటిలో ఉపయోగించే పదార్థాలు, లోపల పెట్టే కూరగాయలు లేదా ఇతర పదార్థాలు, సాస్‌లు, నూనె పరిమాణం, వడ్డించే మోతాదుపై పోషక విలువలు ఆధారపడి ఉంటాయి. అవకాడోలో అసంతృప్త కొవ్వులు, పీచు పదార్థం ఉంటాయి. అయితే చీజ్, క్రీమ్ సాస్‌లు, అధిక కేలరీల పదార్థాలు ఎక్కువగా కలిపిన అవకాడో టాకో ఆరోగ్యకరమైన ఎంపిక కాదు. అలాగే గాలి వేడితో వేయించడం లేదా కాల్చడం ద్వారా సాధారణంగా ఎక్కువ నూనెలో వేయించే విధానంతో పోలిస్తే నూనె వినియోగాన్ని తగ్గించవచ్చు. అయినప్పటికీ, అలా తయారుచేసిన వంటకంలో కేలరీలు, ఉప్పు, సంతృప్త కొవ్వులు తక్కువగా ఉంటాయని హామీ లేదు. చిరుధాన్యాలతో తయారైందని చెప్పే వంటకంలో ఇతర ధాన్యాలు, అదనపు చక్కెరలు, రుచిని పెంచే పదార్థాలు ఎంతవరకు ఉన్నాయో కూడా పరిశీలించాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

ఆహారపు అలవాట్లు ముఖ్యం..

తరచూ అధిక కేలరీలు, ఎక్కువగా శుద్ధి చేసిన పదార్థాలు కలిగిన ఆహారం తీసుకోవడం కంటే, కూరగాయలు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, పీచు పదార్థం, తగినంత ప్రోటీన్ ఉన్న ఆహారాన్ని సమతుల్యంగా తీసుకోవడం ముఖ్యం.

దేవరకొండలో వైద్య అద్భుతం - మూత్రాశయంలో 5 ఏళ్లుగా ఉన్న భారీ రాయి తొలగింపు

సంజీవిని హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్ సక్సెస్

- రోగికి పునర్జన్మ ప్రసాదించిన డాక్టర్ సుదర్శన్
- ఐదేళ్ల నరకయాతనకు చెక్
- సంజీవినిలో సంక్లిష్ట శస్త్ర చికిత్స విజయవంతం అత్యాధునిక పరికరాలతో మూత్రాశయ రాయి తొలగింపు
- దేవరకొండ వైద్యుల ఘనత

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య: దేవరకొండ పట్టణంలోని ప్రముఖ సంజీవిని హాస్పిటల్ వైద్య బృందం మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. గత ఐదు సంవత్సరాలుగా మూత్రాశయంలో ఏర్పడిన పెద్ద రాయితో తీవ్ర వేదన అనుభవిస్తున్న రోగికి విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి ఉపశమనం కలిగించారు.

రోగి వివరాలు:
చేన్య అనే వ్యక్తి గత ఐదేళ్లుగా మూత్ర విసర్జనలో తీవ్ర ఇబ్బంది, కడుపు నొప్పి, మూత్రంలో మంటతో బాధపడుతున్నాడు. పలు చోట్ల చికిత్స తీసుకున్నా ఫలితం లేకపోవడంతో చివరకు దేవరకొండలోని సంజీవిని హాస్పిటల్ ను ఆశ్రయించారు.

వైద్య పరీక్షలు - అసలు కారణం వెలుగులోకి:
హాస్పిటల్‌కు వచ్చిన వెంటనే యూరాలజీ నిపుణులు డాక్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎక్స్-రే, రక్త పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో రోగి మూత్రాశయంలో (Urinary Bladder) అసాధారణ సైజులో పెద్ద రాయి ఉన్నట్లు గుర్తించారు. ఈ రాయి వల్లనే మూత్రనాళం మూసుకుపోయి ఇన్నేళ్లు ఇబ్బంది పడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు.

సంక్లిష్ట శస్త్ర చికిత్స - విజయవంతం:
వెంటనే రోగిని శస్త్ర చికిత్సకు సిద్ధం చేశారు. డాక్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో డాక్టర్ కృష్ణ మీా (జనరల్ సర్జన్), అనస్థీషియా నిపుణులు డాక్టర్ జవహర్ లాల్ కలిసి దాదాపు గంటన్నర పాటు శ్రమించి ఓపెన్ సర్జరీ ద్వారా ఆ భారీ రాయిని తొలగించారు. మూత్రాశయంలో రాయి పెద్దగా ఉండటం వల్ల ఆపరేషన్ కాస్త సంక్లిష్టంగా మారినా, వైద్యుల అనుభవంతో విజయవంతం అయింది. ఈ ఆపరేషన్ లో నర్సింగ్ సిబ్బంది శాంతి, మంజుల,నాగ, నందు, శివ తదితరులు



వైద్యబృందానికి పూర్తి సహకారం అందించారు.

ప్రస్తుత పరిస్థితి:
శస్త్ర చికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా, మెరుగ్గా ఉందని వైద్యులు తెలిపారు. మూత్ర విసర్జన సాఫీగా జరుగుతోందని, మరో 2-3 రోజుల్లో డిశ్చార్జ్ చేస్తామని తెలిపారు. ఐదేళ్ల బాధ నుండి విముక్తి పొందిన రోగి కుటుంబ సభ్యులు సంజీవిని హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైద్యుల సూచన:
మూత్రాశయంలో రాళ్లు ఏర్పడటానికి నీళ్లు తక్కువ తాగడం, మూత్రాన్ని ఎక్కువ సేపు ఆపుకోవడం, ఇన్ఫెక్షన్లు ప్రధాన కారణమని, తొలి దశలోనే గుర్తిస్తే మందులతోనే తగ్గే అవకాశం ఉందని, అశ్రద్ధ చేస్తే కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని డాక్టర్ సుదర్శన్ తెలిపారు. ఏవైనా లక్షణాలు ఉంటే వెంటనే యూరాలజిస్టును సంప్రదించాలని సూచించారు.

ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

తాగునీటి సరఫరాపై ఎమ్మెల్యే బాలు నాయక్ సమీక్ష

- మిషన్ భగీరథ అధికారులకు కీలక ఆదేశాలు
- దేవరకొండలో ఏ గ్రామంలోనూ నీటి కొరత రావొద్దు
- అధికారులకు మీూూ స్పష్టీకరణ వర్షాభావం నేపథ్యంలో అప్రమత్తమైన దేవరకొండ మీూూ
- నిరంతర పర్యవేక్షణకు ఆదేశం

నల్లగొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య: ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో దేవరకొండ నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. దేవరకొండలోని తన క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో, తండాలో తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, సమస్యలు ఉన్న ప్రాంతాలను వెంటనే గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. పైప్ లైన్ల లీకేజీలు, మోటార్ల మరమ్మతులు, కరెంట్ సమస్యల వల్ల ఎక్కడా సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.

ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడమే లక్ష్యంగా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

జపాన్‌లో ఉద్యోగ అవకాశాలకు వేదికగా హమామత్సు జాబ్ మేళా

- టి-వర్క్స్‌లో పలు జపాన్ కంపెనీల ప్రెజెంటేషన్లు
- ఐటీ, మెకానికల్ ఇంజినీరింగ్, తయారీ రంగం, ఏఐ, వ్యవసాయ రంగాల్లో అవకాశాలపై వివరణ
- భారతీయ అభ్యర్థులకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను తెలుసుకునే అవకాశం

భవిష్యత్ ప్రజా పాలన, హైదరాబాద్ ప్రతినిధి సీనియర్ journalist Anji హైదరాబాద్: జపాన్‌లో ఉద్యోగ అవకాశాలను అన్వేషిస్తున్న భారతీయ అభ్యర్థులకు అవగాహన కల్పించే లక్ష్యంతో హైదరాబాద్‌లోని టి-వర్క్స్‌లో హమామత్సు జాబ్ మేళా నిర్వహించారు. జపాన్‌లోని హమామత్సు ప్రాంతానికి చెందిన పలు కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సంస్థల కార్యకలాపాలు, పరిశ్రమల అవసరాలు, ఉద్యోగ అవకాశాలు, నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలను ప్రెజెంటేషన్ల రూపంలో వివరించారు. జపాన్‌లో ఉద్యోగాలు పొందాలని ఆశిస్తున్న భారతీయ యువత, సాంకేతిక నిపుణులు, ఇంజినీరింగ్ అభ్యర్థులు, ఇతర రంగాల్లో నైపుణ్యాలు కలిగిన వారికి ఈ కార్యక్రమం ఉపయోగకరమైన వేదికగా నిలిచింది. వివిధ కంపెనీల ప్రతినిధులు తమ సంస్థల్లో ఎలాంటి ఉద్యోగాలు ఉంటాయి, అభ్యర్థులకు ఎలాంటి అర్హతలు అవసరం, ఏ నైపుణ్యాలకు ప్రాధాన్యత ఇస్తారు అనే అంశాలపై వివరించారు. కార్యక్రమంలో వెల్లడించిన సమాచారం ప్రకారం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), మెకానికల్ ఇంజినీరింగ్, తయారీ రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), వ్యవసాయం తదితర సాంకేతిక, పారిశ్రామిక రంగాల్లో భారతీయ అభ్యర్థులకు ఉన్న అవకాశాలను పరిచయం చేశారు. వివిధ రంగాలకు చెందిన కంపెనీలు పాల్గొనడంతో, తమ విద్యార్హతలు, సాంకేతిక పరిజ్ఞానం, అనుభవానికి అనుగుణంగా జపాన్‌లో ఉద్యోగ అవకాశాలను ఎలా అన్వేషించవచ్చో తెలుసుకునే అవకాశం అభ్యర్థులకు లభించింది.

ఐటీ, ఏఐ రంగాల్లో అవకాశాలపై ఆసక్తి
ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఐటీ, సాఫ్ట్‌వేర్, డిజిటల్ సేవలకు సంబంధించిన ఉద్యోగాలపై ఆసక్తి పెరుగుతోంది. ఈ రంగాల్లో నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులు తమ అర్హతలకు సరిపోయే ఉద్యోగాల కోసం ప్రయత్నించవచ్చని కంపెనీల అవసరాల ఆధారంగా అవకాశాలను పరిశీలించవచ్చని కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్, డిజిటల్ టూల్స్ నేర్చుకుంటున్న అభ్యర్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయి. కంపెనీలు ఎలాంటి నైపుణ్యాలను ఆశిస్తున్నాయి, ప్రాథమిక స్థాయి ఉద్యోగాలకు ఏ అర్హతలు అవసరం, ప్రత్యేక సాంకేతిక ఉద్యోగాలకు ఎలాంటి అనుభవం ఉండాలి అనే విషయాలను తెలుసుకోవచ్చు. అయితే ఏఐ రంగంలో ప్రత్యేక ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయా, వాటికి ఎలాంటి అర్హతలు అవసరమా అనే అంశాలు సంబంధిత కంపెనీల నియామక అవసరాలపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి అభ్యర్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ, ఆయా ఉద్యోగాలకు సంబంధించిన అధికారిక వివరాలను పరిశీలించడం అవసరం.

మెకానికల్, తయారీ రంగాల్లోనూ అవకాశాలు
జపాన్ పారిశ్రామిక, తయారీ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దేశంగా ఉంది. ఈ నేపథ్యంలో మెకానికల్ ఇంజినీరింగ్, తయారీ, ఉత్పత్తి నిర్వహణ, సాంకేతిక కార్యకలాపాలు వంటి రంగాల్లో ఉద్యోగాల కోసం ప్రయత్నించే భారతీయ అభ్యర్థులకు ఈ జాబ్ మేళా ఉపయోగకరమైన సమాచారాన్ని అందించింది. సంబంధిత ఇంజినీరింగ్ డిగ్రీలు, సాంకేతిక శిక్షణ, తయారీ రంగంలో అనుభవం ఉన్నవారు తమ అర్హతలకు సరిపోయే ఉద్యోగాలను అన్వేషించవచ్చు. ఉద్యోగ స్వభావాన్ని బట్టి విద్యార్హతలు, పని అనుభవం, సాంకేతిక నైపుణ్యాలు, భాషా పరిజ్ఞానం వంటి అంశాలు కీలకంగా ఉండవచ్చు. తయారీ రంగంలో పనిచేయాలనుకునే అభ్యర్థులు ఉత్పత్తి ప్రక్రియలు, యంత్రాల నిర్వహణ, నాణ్యత నియంత్రణ, పారిశ్రామిక భద్రత వంటి అంశాలపై తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలకు సిద్ధం కావచ్చు.

వ్యవసాయ రంగంలోనూ ఉద్యోగ అవకాశాల అన్వేషణ
ఐటీ, ఇంజినీరింగ్ రంగాలకే పరిమితం కాకుండా వ్యవసాయం, ఇతర పారిశ్రామిక రంగాల్లో కూడా ఉద్యోగ అవకాశాలను అన్వేషించవచ్చనే విషయాన్ని ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకునే అవకాశం కలిగింది. వివిధ రంగాల్లో పనిచేయాలనుకునే అభ్యర్థులు తమ విద్యార్హతలు, అనుభవం, ఆసక్తికి అనుగుణంగా ఉద్యోగాలను ఎంపిక చేసుకోవచ్చు. విదేశాల్లో ఉద్యోగం చేయాలనుకునే ప్రతి ఒక్కరూ ఒకే రంగంపై ఆధారపడకుండా, తమకు అనుకూలమైన ఇతర రంగాల్లోని అవకాశాలను కూడా పరిశీలించడం ఉపయోగకరంగా ఉంటుంది.

జపాన్ కంపెనీలతో నేరుగా పరిచయం
ఈ జాబ్ మేళాలోని ముఖ్యమైన అంశాల్లో ఒకటి జపాన్ కంపెనీల ప్రతినిధులు నేరుగా తమ సంస్థల గురించి వివరించడం. సాధారణంగా ఆన్‌లైన్ ఉద్యోగ ప్రకటనల ద్వారా మాత్రమే సమాచారం పొందే అభ్యర్థులకు, కంపెనీల కార్యకలాపాలు, నియామక అవసరాలు, ఉద్యోగ స్వభావం గురించి నేరుగా తెలుసుకోవడానికి ఇలాంటి సమావేశాలు అవకాశం కల్పిస్తాయి. ఉద్యోగ బాధ్యతలు, విద్యార్హతలు, అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు, పని ప్రదేశంలోని వాతావరణం వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవచ్చు. అలాగే జపాన్‌లో పనిచేయాలనుకునే వారు అక్కడి కార్యాలయ సంస్కృతి, క్రమశిక్షణ, బృంద సమన్వయం, కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాధాన్యతను కూడా అర్థం చేసుకోవచ్చు. వివిధ కంపెనీల ప్రెజెంటేషన్ల ద్వారా తమకు సరిపోయే రంగాన్ని ఎంపిక చేసుకోవడం, భవిష్యత్తులో ఏ నైపుణ్యాలు నేర్చుకోవాలో నిర్ణయించుకోవడం వంటి అంశాల్లో అభ్యర్థులకు మార్గదర్శకత్వం లభించవచ్చు.

భారతీయ ప్రతిభకు అంతర్జాతీయ అవకాశాలు
భారతీయ అభ్యర్థులను అంతర్జాతీయ పరిశ్రమలతో అనుసంధానించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషించగలవు. విదేశాల్లో ఉద్యోగాలు పొందాలనుకునే యువతకు ఆయా దేశాల కంపెనీల అవసరాలు, ఉద్యోగ అర్హతలు, నియామక

విధానాలపై అవగాహన ఉండటం ఎంతో అవసరం. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ఐటీ అభ్యర్థులు, సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకుంటున్న యువత, కొత్త టెక్నాలజీలపై ఆసక్తి ఉన్నవారు ఇలాంటి వేదికలను ఉపయోగించుకుని తమ కెరీర్ ప్రణాళికలను రూపొందించుకోవచ్చు. ప్రస్తుతం కొత్త టెక్నాలజీలను నేర్చుకుంటున్న అభ్యర్థులు తమ నైపుణ్యాల్లో ఉన్న లోపాలను గుర్తించి, అవసరమైన శిక్షణ పొందేందుకు కూడా ఇలాంటి సమావేశాల ద్వారా సమాచారం సేకరించవచ్చు.

ఉద్యోగార్థులు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయాలు
జపాన్‌లో ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థులు సంబంధిత కంపెనీల నుంచి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించబడుతోంది. ముఖ్యంగా అందుబాటులో ఉన్న ఉద్యోగాలు, అర్హతలు, వేతనం, పని ప్రదేశం, దరఖాస్తు చివరి తేదీ, ఇంటర్వ్యూ విధానం వంటి వివరాలను అధికారికంగా నిర్ధారించుకోవాలి. అలాగే ఉద్యోగానికి జపనీస్ భాష పరిజ్ఞానం అవసరమా, కంపెనీ వర్క్ వీసా స్పాన్సర్‌షిప్ అందిస్తుందా, ఏ వీసా కేటగిరీ వర్తిస్తుంది అనే అంశాలను ముందుగానే తెలుసుకోవాలి. ఉద్యోగం స్వభావం, అభ్యర్థి విద్యార్హతలు, అనుభవాన్ని బట్టి వీసా అర్హతలు మారవచ్చు. జాబ్ మేళాలో పాల్గొనడం లేదా కంపెనీల ప్రెజెంటేషన్లు వినడం ద్వారా ఉద్యోగం లేదా వర్క్ వీసా ఖరారవుతుందని భావించకూడదు. ఉద్యోగానికి సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి, అధికారిక నియామక ప్రక్రియ ద్వారా మాత్రమే ముందుకు సాగాలి.

జపాన్‌లో కెరీర్ నిర్మించుకోవాలనుకునే వారికి ఉపయోగకరమైన వేదిక
హైదరాబాద్‌లోని టి-వర్క్స్‌లో నిర్వహించిన హమామత్సు జాబ్ మేళా ద్వారా భారతీయ అభ్యర్థులకు జపాన్‌లోని కంపెనీలు, వాటి పరిశ్రమలు, సంభావ్య ఉద్యోగ అవకాశాల గురించి తెలుసుకునే అవకాశం లభించింది. ఐటీ, మెకానికల్ ఇంజినీరింగ్, తయారీ రంగం, ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో కెరీర్‌ను నిర్మించుకోవాలనుకునే వారు తమ అర్హతలకు అనుగుణంగా అవకాశాలను అన్వేషించవచ్చనే అవగాహన ఏర్పడింది. అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే నైపుణ్యాల అభివృద్ధి, సరైన సమాచారం, కంపెనీలతో ప్రత్యక్ష పరిచయాలు, ఉద్యోగ అర్హతలపై అవగాహన కీలకమని ఈ కార్యక్రమం ప్రాధాన్యతను చాటిచెప్పింది. జపాన్‌లో ఉద్యోగం చేయాలనే లక్ష్యంతో ఉన్న భారతీయ యువతకు ఇలాంటి కార్యక్రమాలు తమ కెరీర్ ప్రయాణంలో తదుపరి అడుగులు వేయడానికి దోహదపడగలవు.

దేవరకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 12వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు.. ఉప్పొంగిన తల్లిదండ్రుల ఆనందోత్సాహాలు

దేవరకొండ,29అక్టోబర్: దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో 12వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు (గోల్డ్ మెడల్స్) సాధించిన విద్యార్థులకు ఘనంగా పతకాలు ప్రదానం చేశారు. గోల్డ్ మెడల్స్ అందుకున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి హాజరై తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో పట్టభద్రులుగా నిలిచే ఈ రోజు ఎంతో కీలకమైనదన్నారు. డిగ్రీ విద్యను విజయవంతంగా పూర్తి చేసి బంగారు పతకాలు సాధించడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ రంగాల్లో మరింతగా రాణిస్తూ తమ తల్లిదండ్రులకు, కళాశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహించడంలో గోల్డ్ మెడల్ డోనర్స్ చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ.. గ్రాడ్యుయేషన్ డే విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయని తెలిపారు. కళాశాలలో విద్యనభ్యసించి ప్రతిభ చాటిన విద్యార్థులు నేడు గోల్డ్ మెడల్స్ అందుకోవడం కళాశాలకే గర్వకారణమన్నారు. విద్యార్థుల విజయాల వెనుక తల్లిదండ్రులు, అధ్యాపకుల కృషి ఎంతో ఉందని, వారి మార్గదర్శకత్వం వల్లే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ సీఓఈ డాక్టర్ జి. ఉపేందర్ రెడ్డి, గోల్డ్ మెడల్ సెక్రటరీ

ఎం.జె.ఎఫ్. లయన్ ధనుంజయ సముద్రాల, సీపీడీసీ సెక్రటరీ ఎం.జె.ఎఫ్. లయన్ డాక్టర్ పెరుమాళ్ళ జాన్ శాంసన్, అలుమ్ని ప్రెసిడెంట్ ఎం.జె.ఎఫ్. లయన్ గాజుల రాజేష్, అలుమ్ని సెక్రటరీ లయన్ డాక్టర్ కేతనబోయిన మల్లికార్జున్, ఎం.జె.ఎఫ్. లయన్ పగిడిమర్రి రఘురాములు, పగిడిమర్రి రాధారాణి, లయన్ మోర భీష్మాచారి, ఇమ్మడి భద్రయ్య, రమావత్ శ్రీను, నెమ్మికంటి గౌరీశంకర్, బెజవాడ శేఖర్, పొనుగోటి జనార్ధన్ తదితర గోల్డ్ మెడల్ డోనర్స్ పాల్గొన్నారు. అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, సీఓఈ లింగారెడ్డి, ఎన్‌సీసీ సీటీఓ నాగేందర్, డాక్టర్ ఎం. ప్రభాకర్, డాక్టర్ వి. మకట్లాల్, డాక్టర్ కే. రేణుక తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గోల్డ్ మెడల్స్ అందుకున్న విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని, మరింత గొప్ప లక్ష్యాలను సాధించాలనే స్ఫూర్తిని నింపింది.

పచ్చికొబ్బరి తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు.. ఎందుకో తెలుసా..?

తరచూ పచ్చికొబ్బరి (Raw Coconut) తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కొంతమంది పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో చట్నీగా, తీపి వంటకాల్లో పచ్చి కొబ్బరిని వినియోగిస్తుంటారు. చక్కెరగానీ, బెల్లంగానీ కలుపుకుని కూడా తింటుంటారు. అయితే కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. కానీ నిపుణులైతే పచ్చి కొబ్బరితో లాభాలే తప్ప నష్టాలు లేవని చెబుతున్నారు. పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చికొబ్బరి యాంటీ బయోటిక్‌గా పని చేస్తుందని, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుందని అంటున్నారు. పచ్చి కొబ్బరితో ఉండే ఆ లాభాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

పచ్చి కొబ్బరితో లాభాలు..

రోగ నిరోధక శక్తి

పచ్చికొబ్బరిని వీలైనప్పుడల్లా తింటూ ఉంటే మనలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

మంచి కొలెస్ట్రాల్
పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడంవల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

జీర్ణ శక్తి
పచ్చికొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

జర్మనీలో ఉద్యోగమని చెప్పి ఓ యువకుడి చేతికి కత్తి ఇచ్చారు.. కాంగ్రెస్ సర్కార్ మరో స్కాంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్:: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న టామ్ కామ్ స్కామ్ ను బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ టామ్‌కామ్ గురించి టామ్‌టామ్ చేస్తూ రోజూ మంత్రి వివేక్ వెంకటస్వామి తిరుగుతున్నారు. ఆయన దక్షిణ కొరియా పోతున్నారు.. జపాన్ పోయారు.. మొన్ననే జర్మనీ కూడా పోయొచ్చారు.. మరి జర్మనీకి వాళ్ల ఫ్రీగా అయితే పోరు.. ప్రభుత్వ ఖర్చుతో ప్రజల కష్టార్జితంతో మంత్రి, ఆయనతోపాటు కొంతమంది అధికారులు వైట్ పాస్‌పోర్టుతో ప్రభుత్వ ఖర్చుతో వీళ్లు విదేశాలకు పోయి వస్తారు.. దీనికి కోట్ల రూపాయలు ఖర్చై ఉంటయన్నారు. ఈ టామ్ కామ్ సంగతేంటి.. వీళ్లకు జరిగిన బాధేందనేది తెలంగాణ ప్రజల ముందర ఏకరువు పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది..తెలంగాణలో నిరుద్యోగులు దాదాపు 40 లక్షల మంది ఉన్నారు.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ చూస్తూ మీకర్థమవుతుంది. గ్రాడ్యుయేషన్ లేకున్నా కూడా ఉద్యోగాలకు అప్లై చేసుకున్న వాళ్లు 20 లక్షల వరకు ఉంది. ఏ ప్రభుత్వం కూడా అందరికీ అన్ని ఉద్యోగాలు కల్పించలేదు.ఒక ఉద్యోగం అని చెప్పి మరో ఉద్యోగం ఇప్పించి..ఇంజినీర్ ఉద్యోగాలని చెప్పి యువకులను జర్మనీకి పంపించి మటన్ షాపులో పని చేయిస్తున్నారు.

పేరిట నిరుద్యోగుల నుంచి మంత్రి వివేక్ వెంకటస్వామి డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు విదేశాలకు పంపించాలనే ఉద్దేశంతో 2014లో టామ్‌కామ్ ఏర్పాటు చేశారు. ఒక ఉద్యోగం అని చెప్పి మరో ఉద్యోగం ఇప్పించి బ్రోకర్లు అందరినీ మోసం చేస్తున్నారని, ఇవన్నీ జరగకూడదనే గత ప్రభుత్వం ఈ సంస్థను ఏర్పాటు చేసిందన్నారు. జర్మనీలో ఉద్యోగాలు, వాటికి కావాల్సిన నైపుణ్యాల గురించి టామ్‌కామ్ ఇటీవల ప్రకటనలు ఇచ్చింది. ప్రకటనలు రాగానే వందలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఉచితంగా కల్పించాల్సిన అవకాశాల కోసం ఒక్కో నిరుద్యోగి నుంచి రూ.4.10 లక్షలు వసూలు చేశారు. ఈ నిరుద్యోగులతో టామ్‌కామ్ పేరు లేకుండా ఖీఖఅతీ శాతీవవ్ అనే సంస్థ పేరు మీద ఉన్న అగ్రిమెంట్లపై సంతకాలు చేయించారు. 200 మంది దగ్గర డబ్బులు వసూలు చేసి కనీసం 10 మందిని కూడా జర్మనీకి పంపించలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఒక నిరుద్యోగ యువకుడికి వెల్లాకకట్ చేయాలని అతని చేతికి కత్తి ఇచ్చారుఅక్కడికి వెళ్లిన యువకులందరిదీ ఇదే పరిస్థితి. వివేక్ వెంకటస్వామి తన కొడుకు గడ్డం వంశీకృష్ణను కూడా ఇలాగే పంపిస్తాడా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు.. ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం

హైదరాబాద్, అక్టోబర్ 29: బియ్యం బ్లాక్ మార్కెట్ చేసేవారికి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు బుక్ చేస్తున్నామని తెలిపారు. (గురువారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో బియ్యం ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బియ్యం అక్రమ అమ్మకాలపై సమాచారంతో రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికారులతో కలిసి హైదరాబాద్‌తో పాటు వివిధ చోట్ల తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. రైస్ ఇల్లీగల్ బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.స్టాక్‌కు మించి బియ్యం నిల్వ చేస్తే కేసులు పెడతామని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రైస్ మిల్లర్స్, హోల్ సేలర్స్, రీటైలర్స్‌ను పిలిచి బియ్యం ధరలు తగ్గించాలని చెప్తున్నామని అన్నారు. ధరలు ఎందుకు పెరుగుతున్నాయన్న దానిపై స్టడీ చేస్తున్నామని.. బియ్యం ధరలు తగ్గించని వారిపై కేసులు తప్పవని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. 28 ఎల్‌ఎమ్‌టీ స్టాక్స్ ఉన్నాయని తెలిపారు. 25 కేజీలకు బదులు 23, 24 కేజీల రైస్ బ్యాగ్‌లను అమ్ముతున్నట్లు సమాచారం వచ్చిందని.. అలాంటి వారి ట్రేడ్ లైసెన్స్‌లను రద్దు చేస్తామని సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం.. చిన్నారులకు తీవ్ర గాయాలు

హైదరాబాద్, :
హైదరాబాద్ వనస్థలిపురంలోని ఆటోనగర్‌లో రోడ్డు ప్రమాదం జరిగింది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ హైకోర్టు కాలనీ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. హయత్‌నగర్ రంగనాయకుల గుట్టకు చెందిన వంశీ, వాణి దంపతులు ఇద్దరు పిల్లలతో బైకుపై ఎల్బీనగర్ వైపు ప్రయాణిస్తుండగా ఓ కారు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి ఇద్దరు చిన్నారులు గాల్లోకి ఎగిరి రోడ్డుపై పడ్డారు.ఈ ఘటనలో చిన్నారులు మాన్విశ్ (2), యుగ్విశ్ (ఏడాదిన్నర)కు తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారుల తలకు గాయాలు, చెవుల నుంచి రక్తస్రావం అయినట్లు తెలుస్తోంది. బీటెక్ విద్యార్థి నితిన్ కారు నడుపుతున్నట్లు సమాచారం. కారులో నితిన్‌తో పాటు మరో ఇద్దరు స్నేహితులు ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందగానే ఘటనాస్థలికి వనస్థలిపురం పోలీసులు చేరుకున్నారు. ఈ ప్రమాదంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చిన్నారుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై అధికారిక వివరాలు తెలియాల్సి ఉంది.

102 ఉద్యోగాలకు టీజీపీఎస్సీ నుంచి కొత్త నోటిఫికేషన్

హైదరాబాద్ :
తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఆర్థిక, గణాంక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 102 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. వీటిలో మండల ప్లానింగ్ అండ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఎంపీఎస్ఓ), డైరెక్టరేట్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఏఎస్ఓ) పోస్టులు ఉన్నాయి. అక్టోబర్ 30 నుంచి ఈ పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుండగా, నవంబర్ 27 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.అర్హతలు, వయోపరిమితి, ఫీజు వివరాలు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన అర్హతలు, వయోపరిమితి, ఫీజు వివరాలను టీజీపీఎస్సీ స్పష్టంగా వెల్లడించింది. స్టాటిస్టిక్స్‌ను ప్రధాన సబ్జెక్టుగా చదివి డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు మాత్రమే ఈ ఉద్యోగాలకు అర్హులు. వయోపరిమితి విషయానికొస్తే, 2026 జులై 1 నాటికి అభ్యర్థుల వయసు కనీసం 18 ఏళ్లు నిండి, 44 ఏళ్లకు మించకూడదు. అయితే,

ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు వంటి రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి. దరఖాస్తు రుసుముగా ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.1000 చెల్లించాల్సి ఉండగా, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.500గా నిర్ణయించారు.ఆకర్షణీయమైన వేతనం.. కీలకమైన బాధ్యతలు ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఆకర్షణీయమైన వేతన స్కేలుతో పాటు సమాజంలో కీలక పాత్ర పోషించే అవకాశం లభిస్తుంది. కమిషన్ ప్రకటించిన ప్రకారం, ఉద్యోగంలో చేరిన వారికి నెలవారీ వేతనం రూ.36,750 నుంచి రూ.1,06,990 వరకు ఉంటుంది. ప్రభుత్వ పథకాల ప్రణాళిక, అమలులో ఈ పోస్టులది కీలక పాత్ర. మండల స్థాయిలో ప్రభుత్వానికి అవసరమైన గణాంకాలను సేకరించడం, వాటిని విశ్లేషించడం, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సమాచారాన్ని ఉన్నతాధికారులకు నివేదించడం వంటివి వీరి ప్రధాన బాధ్యతలుగా ఉంటాయి.పరీక్ష విధానం.. ముఖ్యమైన తేదీలు ఈ పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్షను జనవరి నెలలో నిర్వహించేందుకు కమిషన్ సన్నాహాలు చేస్తోంది. పరీక్షకు వారం రోజుల ముందుగా అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అక్టోబర్ 30న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్నందున, ఆసక్తిగల అభ్యర్థులు చివరి తేదీ అయిన నవంబర్ 27 వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కమిషన్ సూచించింది. జోన్ల వారీగా ఖాళీలు, సిలబస్, పరీక్ష విధానం వంటి పూర్తి వివరాల కోసం అధికారిక నోటిఫికేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు. ఏవైనా మార్పులు ఉంటే, వాటిని కమిషన్ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే వెల్లడిస్తుంది.

హైదరాబాద్‌లో కమ్ముకుంటున్న చిమ్మచీకట్లు - ఈ నగరానికి ఏమైంది?

హైదరాబాద్ : కాలనీలు, ముఖ్యమైన? రహదారులు అనే తేడా లేకుండా హైదరాబాద్?లో పలు ప్రాంతాల్లో చిమ్మచీకట్లు నెలకొంటున్నాయి. క్యూర్ (కోర్? అర్బన్ రీజియన్) పరిధిలోని 3 మున్సిపల్ కార్పొరేషన్లలో వీధిలైట్ల నిర్వహణకు సంబంధించిన టెండర్?ను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం, దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని మూడు కార్పొరేషన్ల మున్సిపల్ కమిషనర్లే ఈ సమస్యకు ప్రధాన కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు, గంజాయి బ్యాచ్?ల ఆగడాలు, చోరీలు, దారి దోపిడీలు, ఆకతాయిల వేధింపులు వెలుగు చూస్తున్న సమస్యపై 'ఈనాడు-ఈటీవీ భారత్?' క్షేత్రస్థాయి పరిశీలన కథనం.రెండేళ్లుగా అంధకారమే హైదరా బాద్ నగరంలో 29 మే 2017 నుంచి ఏప్రిల్ 2024 వరకు కాంట్రాక్టులో భాగంగా ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ వీధిలైట్ల నిర్వహణను చూసింది. టెండర్ గడువు పూర్తయ్యాక మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సర్కిళ్ల వారీగా కాంట్రాక్టర్లను నియమించుకుని అధికారులు నిర్వహణ పనులను పర్యవేక్షిస్తున్నారు. మూడు కార్పొరేషన్ల ఏర్పాటు సమయంలో ఎలక్ట్రికల్ ఇంజినీర్లను జీహెచ్ఎంసీ తిరిగి వారి మాతృ సంస్థకు పంపింది. సివిల్ ఇంజినీర్లకు అదనపు బాధ్యతగా వీధి లైట్ల నిర్వహణను అప్పగించడంతో వారు వాటిని పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. నిర్వహణ చూడటానికి అవసరమైన పరికరాల



కొనుగోలు చేయడం కూడా నిలిచిపోయింది. ఎందుకు కొనట్లేదని ఇంజినీర్లను వివరణ కోరితే, కొత్త నిర్వహణ ప్రాజెక్టు టెండరు ప్రక్రియ పూర్తయిందని చెబుతున్నారు.గంజాయి ముఠాలుసీతాఫల్‌మండి జంక్షన్? నుంచి ఇఫ్లూ(ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ) మీదుగా తార్నాక, ఓయూ రోడ్లపై ఒక్క లైటూ వెలగట్లేదు. అదే అదనుగా ఇక్కడ యువకులకు గంజాయి అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని, తాగిన మత్తులో కొందరు రోడ్లపై వాహనాలు వెళుతున్న క్రమంలో నానా హంగామా చేస్తున్నారంటూ స్థానికులు తీవ్రంగా గగ్గోలు పెడుతున్నారు.బేగంపేట మారిగోల్డ్ హోటల్ నుంచి సత్యం సినిమా టాకీస్ వరకు, బేగంపేట ఫ్లైఓవర్? నుంచి సికింద్రాబాద్ వరకు ప్రధాన రహదారిపై ఏ మాత్రం లైట్లు వెలగట్లేదు. సుచిత్ర హైవేపై దిగి, కాలినడకన డెయిరీఫామ్ రోడ్డుకు వెళ్లే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సి వస్తోంది. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి రోడ్డు అంధకారంగా మారింది.అశోక్‌నగర్, ముషీరాబాద్ ఎక్స్‌రోడ్డు జంక్షన్?, రాంనగర్ రహదారిలో ఆర్నెళ్లుగా లైట్లు వెలగట్లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి మాదాపూర్ వరకు పూర్తిగా చీకటిగా ఉంటోంది. ఆర్టీసీ క్రాస్? రోడ్డు స్టీలు వంతెన, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 స్టీలు బ్రిడ్జి, దుర్గం చెరువు బ్రిడ్జిపైనా చీకటిగానే ఉంటోంది. హిమాయత్‌నగర్-నారాయణగూడ, వైఎంసీఏ గ్రౌండ్-కోఠి, రాణిగంజ్-సికింద్రాబాద్, బషీర్‌బాగ్, బర్కత్‌పురా, చిలకగూడ ఎక్స్‌రోడ్డు నెలల తరబడి చీకటిమయంలోనే ఉన్నాయి.9 వేల ఫిర్యాదులుజీహెచ్?ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్? కార్పొరేషన్ల పరిధిలో వీధి దీపాలపై 9 వేల ఫిర్యాదులు పెండింగులో ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రజావాణి ఎక్స్ 'మైక్యూర్ మొబైల్ యాప్'లో వచ్చే వినతులను కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని ప్రాంతాల్లో టైమర్లు లేకపోవడంతో 24 గంటల పాటు లైట్లు వెలుగుతూనే ఉంటున్నాయి. మాన్యువల్‌గా లైట్లను వెలిగించాల్సిన ప్రాంతాలకు సంబంధింత లైన్‌మెన్లు వెళ్లడం లేదు.

రంగారెడ్డి జిల్లాలో విషాదం.. ఆర్టీసీ బస్సును ఢీకొన్న బైక్.. యువకుడి మృతి

రంగారెడ్డి, అక్టోబర్ 29: నగరంలోని మహేశ్వరం పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. విప్రో కంపెనీ సమీపంలో ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును బైక్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కేసీ తండాకు చెందిన రాహుల్ (22) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో యువకుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న అతడి బంధువులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అనంతరం మహేశ్వరం ఆర్టీసీ డిపో వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ ఘటనతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.సమాచారం అందుకున్న ఎస్సై ధనుంజయ్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదంలో మృతి చెందిన రాహుల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. యువకుడి మృతిపై బంధువులు ఆందోళన వ్యక్తం చేయడంతో పోలీసులు జోక్యం చేసుకుని వారికి సర్దిచెప్పారు. దీంతో ఆందోళన సద్దుమణిగింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నల్లగొండ జిల్లాలో గన్ ఫైర్.. బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌పై కేసు

నల్లగొండ, అక్టోబర్ 29:
దసరా పండుగ సందర్భంగా శమీపూజ నిర్వహిస్తుండగా గాల్లోకి కాల్పులు జరిపిన ఘటన నల్లగొండ జిల్లాలో కలకలం రేపింది. నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ చింతల సోమయ్య మూడు రౌండ్ల పాటు గాల్లోకి కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన విషయం ఆలస్యంగా

వెలుగులోకి వచ్చింది. కాల్పుల ఘటనపై గ్రామానికి చెందిన ఓ వ్యక్తి డీజీపీకి ఫిర్యాదు చేశారు. పండుగ సందర్భంగా శమీపూజ నిర్వహించే సమయంలో తుపాకీతో కాల్పులు జరిపినట్లు వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు విచారణ చేపట్టారు.ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఆర్మ్స్ యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. కాల్పులకు ఉపయోగించిన రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. గతంలోనూ చింతల సోమయ్య గ్రామస్తులతో పాటు పలువురిని తుపాకీ చూపించి బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయని సమాచారం. ఈ ఆరోపణలకు సంబంధించిన పూర్తి వివరాలు, కాల్పుల ఘటనకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పోటీ పరీక్షల్లో పేపర్ లీకేజీ అనేది గతం

హైదరాబాద్ :ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో పేపర్ లీకేజీలు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, మాజీ ఐఏఎస్ బుర్రా వెంకటేశం తెలిపారు. గ్రూప్-1, 2, 3, 4 ఉద్యోగాల్లో డిస్క్రిప్టివ్? ఉన్నవి తప్ప మిగతా అన్నీ పరీక్షలు కంప్యూటర్ ఆధారిత పరీక్షల (సీబీఆర్‌టీ) విధానంలో జరుగుతాయని వెల్లడించారు. ఈటీవీ భారత్? ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను ఆయన పంచుకున్నారు. ఫలితాల వెల్లడి వరకు సంస్కరణలు అమలు దేశంలోని వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లను అధ్యయనం చేసి క్వశ్చన్? పేపర్ తయారీ నుంచి ఫలితాల వెల్లడి వరకు సంస్కరణలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నోటిఫికేషన్ వెలువరించిన తరువాత అప్లై



చేసేందుకు నెలరోజుల గడువు ఇస్తు న్నామని, సన్నద్ధతకు మరో రెండునెలలు అవకా శం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకసారి పరీక్షల తేదీలు ప్రకటించిన తరువాత 25 రోజుల్లో పూర్తిచేసి, దరఖాస్తు గడువు ముగిసిన తరువాత మూడునెలల్లోగా ప్రక్రియ పూర్తిచేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు వెంకటేశం వివరించారు.దాదాపు 9 నెలల్లో పూర్తి చేస్తాంకేవలం ఒకే పరీక్ష పెట్టే విధానంలోనైతే నియా మ కాలు మూడునెలల్లో, ప్రిలిమ్స్-మెయిన్స్ విధానంలో ఆరునెలల్లో, వీటికీ తోడుగా ఇంటర్వ్యూ ఉంటే నియామకాల ప్రక్రియ దాదాపు తొమ్మిది నెలల్లో పూర్తవుతాయని చెప్పారు. ప్రస్తుతానికి డిగ్రీ లెక్చరర్ పోస్టులకు ఇంటర్వ్యూలు ఉన్నందున వీటిని మూడు స్టేజీలలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. వేర్వేరు విద్యార్హతలున్న పోస్టులకు వేర్వేరు ప్రకటనలు ఇచ్చి తద్వారా న్యాయ వివాదాల ప్రక్రియతో ఆలస్యమయ్యే అవకాశాలు తగ్గిస్తున్నట్లు స్పష్టం చేశారు."పోటీ పరీక్షల్లో ఉద్యోగం సాధించాలని లక్షల మంది రాసినా అందులో కొందరికే ఉద్యోగాలు వస్తాయి. ఆయా పోటీపరీక్షలో ప్రతిభ చూపి ఉద్యోగాలు పొందలేకపోయిన టాప్-10 మెరిట్ అభ్యర్థులకు ప్రభుత్వ రంగ, ప్రైవేటు రంగ సంస్థలు తమ అవసరాల మేరకు వారి నుంచి ఎంపిక చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం. వారికి కూడా ఉద్యోగులను రిక్రూట్‌మెంట్ చేసుకునేందుకు చాలా పెద్ద ప్రాసెస్ ఉంటుంది. చాలా ఖర్చుతో కూడుకుని ఉంటుంది" బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. ఒకేరోజున రెండు వేర్వేరు నియామక సంస్థల పోటీ పరీక్షలు ఉంటే ఆయా పరీక్షలు రాసే అభ్యర్థులకు ప్రత్యామ్నాయ తేదీల్లో పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఇప్పటికే ఏఈఈ పరీక్షలకు ఈ వెసులుబాటు ఇచ్చినట్లు గుర్తుచేశారు. రాతపరీక్ష ముగిసిన మూడు వారాల్లో ఫైనల్? రిజల్ట్? వెల్లడిస్తామని ఉద్యోగ ప్రకటన జారీ నుంచి ఫలితాల వెల్లడి వరకు రకరకాల సంస్కరణలు అమలు

తుఫాన్ నష్టంపై కేబినెట్‌లో చర్చ

అమరావతి, అక్టోబర్ 29: సీఎం చంద్రబాబు అధ్యక్షతన హైబ్రిడ్ విధానంలో జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఆర్నబ్ తుఫాన్ నష్టం, సహాయక చర్యలపై కేబినెట్ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఉప్పాడ తీరంలో 40 బోట్లు, కోనసీమ జిల్లా పరిధిలో ఉప్పాడ మత్స్యకారుల 117 బోట్లు దెబ్బతిన్నాయని తెలిపారు. తీర ప్రాంతంలో బోట్లు, వలలు, వేట సామగ్రి కోల్పోయిన మత్స్య కారులందరికీ వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలతో ఉప్పా డలో మగ్గాల్లోకి నీరు చేరి చేనేత కార్మికుల జీవనోపాధి దెబ్బతిందని, వారిని కూడా ఆదుకోవాలని కోరారు. విపత్తు నిర్వహణలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్య మిచ్చి సమర్థంగా వ్యవహరిం చారని పవన్ కొనియాడారు. తుఫాన్ హెచ్చరికల నుంచి నిరంతరం సమీక్షిస్తూ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన ముఖ్యమంత్రి పనితీరు ప్రశంసనీయమన్నారు. తుఫాన్ సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొన్న కేబినెట్ సహచరులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల సిబ్బందికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలియజేశారు.

మంత్రివర్గం కీలక నిర్ణయాలు - 48 అజెండా అంశాలకు ఆమోదం

అమరావతి : నిర్మాణానికి మరింత ఊపు, రాష్ట్ర అభివృద్ధికి ఊతం ఇచ్చేలా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. భారీ పారిశ్రామిక ప్రాజెక్టుల నుంచి సెమీకండక్టర్ తయారీ వరకు సాగునీటి పనుల నుంచి స్వచ్ఛ ఇంధనం వరకు పలు రంగాలకు సంబంధించిన ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపింది. భూకేటాయింపులు, పెట్టుబడుల ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల విస్తరణతో రాష్ట్రంలో పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వర్చువల్?గా జరిగిన మంత్రివర్గ సమావేశంలో 48 అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. ఈ భేటీలో రాజధాని నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి ప్రభుత్వ సముదాయంలోని జీఏడీ టవర్‌లో విద్యుత్, శీతలీకరణ, అగ్నిమాపక భద్రత, లిఫ్టులు, ఫైర్ అలారాలు, పబ్లిక్ అడ్రస్ వ్యవస్థ, ప్లంబింగ్ హైసైడ్ మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్

పనులకు రూ. 448.31 కోట్ల టెండర్‌కు ఆమోదం తెలిపారు. టవర్లు 1, 2లో ఇదే తరహా పనులకు రూ. 768.89 కోట్లు, టవర్లు 3, 4లో పనులకు రూ. 708.12 కోట్ల కాంట్రాక్టు ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేశారు. మూడు పనుల మొత్తం కాంట్రాక్టు విలువ దాదాపు 19వందల 25.33 కోట్లు. పన్నులు, సుంకాలు అదనం. అత్యల్ప టెండర్‌దారుల బిడ్లను ఆమోదించి పనులు అప్పగించేందుకు ఏజీఐసీఎల్? మేనేజింగ్ డైరెక్టర్‌కు అధికారం కల్పించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. పారిశ్రామిక అభివృద్ధి విధానం 4.0: డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా విశాఖపట్నం జిల్లా అడవివరం, ముడసర్లోవ ప్రాంతాల్లో జీవీఎంసీకి చెందిన 5.84 ఎకరాల భూమిని విజాగ్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ పార్క్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. అదానీ ఇన్‌ఫ్రా ఇండియా అనుబంధ సంస్థ అయిన ఈ కంపెనీకి ప్రత్యేక రాయితీలు కల్పించారు. విజయనగరం జిల్లా శ్రీరాంపురంలో స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ కు 5 వేల194 కోట్ల పెట్టుబడితో ఏడాదికి పది లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంటు ఏర్పాటు, మూడు వేల మందికి ఉపాధి కల్పించే ప్రాజెక్టుకు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి విధానం 4.0 కింద ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రెనైసాన్స్ సోలార్ అండ్ ఎలక్ట్రానిక్ మెటీరియల్స్ సంస్థకు 91.10 ఎకరాలు కేటాయించి, 3 వేల 700 కోట్ల పెట్టుబడితో 5 గిగావాట్ల సామర్థ్యం కలిగిన సమీకృత సిలికాన్ క్రిస్టల్, వేఫర్ తయారీ కేంద్రం ఏర్పాటు ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. రామ్‌కో సిమెంట్స్ వాణిజ్య ఉత్పత్తి ప్రారంభ గడువు సవరణ, అదనపు ప్రోత్సాహకాలు, తొమ్మిది సంస్థలకు ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్ పథకం కింద మూలధన రాయితీల మంజూరు వంటి ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదం లభించింది. శ్రీ సిమెంట్‌కు వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పలపాడులో 452 ఎకరాలు, జై రాజ్ ఇస్పాత్‌కు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం గుట్టపాడులో 418.55 ఎకరాలు కేటాయించే ప్రతిపాదనలకూ ఒకే చెప్పారు. వేదాద్రిలో 713.04 ఎకరాల ప్రభుత్వ భూమిని మార్కెట్ విలువ ఆధారంగా ఏపీఐఐసీకి బదిలీ చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

నామినేషన్ తిరస్కరణలకు ఎన్నికల ట్రైబ్యునల్‌కే వెళ్లాలి

అమరావతి: పట్టణ స్థానిక సంస్థలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా దాఖలు చేసిన నామినేషన్ల తిరస్కరణలను సవాలు చేస్తూ దాఖలైన పలు వ్యాజ్యాలను హైకోర్టు కొట్టేసింది. నామినేషన్ల తిరస్కరణపై అభ్యంతరం ఉంటే ఎన్నికల ట్రైబ్యునల్‌లో ఎన్నికల పిటిషన్లు దాఖలు చేసుకోవాలని పిటిషనర్లకు స్పష్టం చేసింది. ఏకపక్షంగా నామినేషన్లన తిరస్కరణ : హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మండవ కిరణ్మయి ఈమేరకు ఉత్తర్వులిచ్చారు. నామినేషన్ల తిరస్కరణ, ఆర్డీవోల ముందు దాఖలు చేసిన తిరస్కరణ అప్పీళ్లు కొట్టివేత, నామినేషన్లను తిరస్కరించిన విషయాన్ని తమకు సమాచారం ఇవ్వలేదని ఉపసంహరించుకోకపోయినా తాము నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారని తదితర అభ్యంతరాలతో హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలయ్యాయి. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ వివిధ కారణాలను చూపుతూ రిటర్నింగ్ అధికారులు ఏకపక్షంగా నామినేషన్లను తిరస్కరించారన్నారు. అన్ని

పత్రాలను జత చేసినప్పటికీ వాటిని అధికారులు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ఎస్?ఈసీ తరఫున న్యాయవాదులు ఎన్.అశ్వనీకుమార్, కే.అజయ్, త్రినాథ్ వాదనలు వినిపించారు. గతంలో స్పష్టమైన తీర్పులు : నిబంధనలకు అనుగుణంగా లేని నామినేషన్లను తిరస్కరించామన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడానికి వీల్లేదన్నారు. అభ్యంతరం ఉంటే ఎన్నికల ట్రైబ్యునల్‌ను ఆశ్రయించాలన్నారు. సుప్రీంకోర్టుతో చామన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన పాటు ఇదే హైకోర్టు గతంలో స్పష్టమైన తీర్పులిచ్చాయని, వాటిని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పిటిషన్లను కొట్టేస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ఏం జరిగిందంటే : రాష్ట్రంలో 9,829 ఎంపీటీసీ, 659 జడ్పీటీసీ స్థానాలకు వివిధ పార్టీల తరఫున దాఖలైన మొత్తం 57,626 నామినేషన్లలో 6,811 ఇటీవల తిరస్కరణకు గురయ్యాయి. ఎంపీటీసీలకు సంబంధించి 5,857, జడ్పీటీసీ నామినేషన్లు 954 తిరస్కరించారు. ఎంపీటీసీ స్థానాలకు టీడీపీ తరఫున 22,013 నామినేషన్లు దాఖలయ్యాయి. వాటిలో నుంచి 2,253 తిరస్కరణకు గురయ్యాయి. జడ్పీటీసీ స్థానాలకు వేసిన 2,078 నామినేషన్లలో 385 తిరస్కరించారు.

సముద్రంలో చిక్కుకున్న వాణిజ్య నౌక.. 13 మంది సురక్షితం, మరో ఏడుగురి కోసం రెస్క్యూ

పశ్చిమ గోదావరి జిల్లా: బంగాళాఖాతంలో ఆర్నాబ్ తుఫాన్ బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. తుఫాన్ కారణంగా సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ వాణిజ్య నౌక అంతర్వేది సమీపంలోని సముద్రంలో చిక్కుకుంది. విశాఖపట్నం నుంచి సింగపూర్‌కు వెళ్తున్న ఈ నౌక ప్రతికూల సముద్ర పరిస్థితుల కారణంగా ముందుకు సాగలేక నిలిచిపోయింది. సమాచారం అందుకున్న ఇండియన్ కోస్ట్ గార్డ్ సహాయక చర్యలు చేపట్టింది. నౌకలో చిక్కుకున్న సిబ్బందిని సురక్షితంగా బయటకు

తీసుకొచ్చేందుకు రెస్క్యూ ఆపరేషన్‌ను ముమ్మరం చేసింది. హెలికాప్టర్ల ద్వారా రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, సముద్రంలో ఉన్న కోస్ట్ గార్డ్ సిబ్బంది కూడా రంగంలోకి దిగారు. ఇప్పటివరకు 13 మందిని సురక్షితంగా రక్షించి, ఇండియన్ కోస్ట్ గార్డ్ నౌక సుజయ్ (ఫ్రాఖజీఫ్)లోకి తరలించారు. మరో ఏడుగురు ఇంకా వాణిజ్య నౌకలోనే ఉండగా.. వారినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. మరోవైపు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కోస్ట్ గార్డ్ అధికారులు సహాయక చర్యలను సమన్వయం చేస్తున్నారు. నౌకలో చిక్కుకున్న మిగిలిన ఏడుగురినీ సురక్షితంగా రక్షించడమే లక్ష్యంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో మిగిలిన సిబ్బంది రక్షణపై ఉత్కంఠ నెలకొంది.

స్థానిక ఎన్నికల్లో వైసీపీ అరాచకాలపై ఎస్ఈసీకి కూటమి నేతల ఫిర్యాదు

విజయవాడ: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ సృష్టించిన అరాచకాలపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) కూటమి నేతలు వర్ల రామయ్య, చిల్లపల్లి శ్రీనివాస్, పాతూరి నాగభూషణం ఫిర్యాదు చేశారు. ప్రజలు అంగీకరించకపోవడంతో, స్థానిక సంస్థల ఎన్నికలను ఎలాగైనా ఆపేందుకు వైసీపీ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. నామినేషన్ పత్రాలను వారే చించుకుని, బారికేడ్లు పడేసి, పోలీసులపై దాడులు చేస్తూ వైసీపీ నేతలు దొంగ నాటకాలు ఆడుతున్నారని కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ గ్యాంగ్ వ్యవహారశైలి స్టూవర్టుపురం, కంజరభట్ ముఠాల తరహాలో ని విమర్శించారు. మున్సిపాలిటీల్లో 8,128, జెడ్పీటీసీల్లో 1,815, ఎంపీటీసీల్లో 20,556 స్థానాల్లో వైసీపీ నామినేషన్లు వేసిందని.. మరి వాళ్లను ఎక్కడ అడ్డుకున్నట్లు అని కూటమి నేతలు ప్రశ్నించారు. ఐదున్నరేళ్లుగా జగన్ మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా ప్రెస్‌మీట్ ఎందుకు పెట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ ఆరాచకాలకు సంబంధించిన ఆధారాలను పెన్ డ్రైవ్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఇచ్చామని.. సిట్ వేసి విచారించాలని కోరామని చెప్పారు. ఎన్నికలు ఆగిపోతే పంచాయతీలు, స్థానిక సంస్థలకు ఏటా వచ్చే రూ.15 వేల కోట్ల నిధులు ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. ఎన్నికలు జరిగితే కూటమి గెలుస్తుందనే భయంతోనే, రాయలసీమ, ప్రకాశం జిల్లాలో వైసీపీ కావాలనే గొడవలు సృష్టిస్తోందని కూటమి నేతలు ఆరోపించారు.

‘అర్నబ్’ తుపాను ధాటికి సిక్కోలు విలవిల – ఉప్పొంగిన నదులు, జలదిగ్బంధంలో గ్రామాలు

శ్రీకాకుళం జిల్లా: అర్నబ్ తుపాను శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. తీరం దాటిన తరువాత ఉగ్రరూపం దాల్చింది. మంగళవారం, తెరిపి లేకుండా వర్షాలు కురవడంతో జిల్లా జలమ యమైంది. రహదారులు ధ్వంసమయ్యాయి. గెడ్డలు, చెరువులు, కాలువలు పొంగి, పంట పొలాలు నీటమునిగాయి. కల్వర్టులు కోతకు గురయ్యాయి. వేల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లింది. చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగి అంధకారం అలముకుంది. 16వేల ఎకరాల్లో పంటకు దెబ్బ : వరి పంట వేసిన రైతులకు తుపాను తీవ్ర ఆవేదన మిగిల్చింది. పిలక, వెన్ను దశలో ఉన్న పంట ఈదురుగాలులు, వర్షానికి నీటమునిగింది. మొత్తం 16,630.55 ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అత్యధికంగా కోటబొమ్మాళి మండలంలో 3,950, టెక్కలి మండలంలో 3,122, సంతబొ మ్మాళిలో ఎకరాల్లో పంట నష్టపోయింది. 23 మండలాల్లో 378 గ్రామాల్లో 14,905 మంది కర్షకులు నష్టపోయారు. ‘అర్నబ్’ తుపాను ప్రభావంతో శ్రీకాకుళం జిల్లాలో భారీగా వర్షాలు

కురుస్తున్నాయి. దీంతో నదులకు వరద పోటెత్తింది. వంశధార, నాగావళి, మహేంద్రతనయ, బాహుదా నదుల్లోకి భారీగా వరదనీరు చేరడంతో పదుల సంఖ్యలో గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీంతో పలు చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. భారీ వర్షాలకు పడకేసిన పంటపొలాలు : అర్నబ్ తుపాను శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గంపై తీవ్ర ప్రభావం చూపింది. ఈదురుగాలులతో పాటు భారీ వర్షాలకు పంటపొలాలు పడకేశాయి. చెట్ల కొమ్మలు విరిగిపడడంతో ఎక్కడికక్కడ విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. వంశధార నది ఉద్ధృతికి సరుబుజ్జిల మండలం పురుషోత్తపురం అవధానాల చెరువు పొంగి దిగువన ఉన్న చవ్వాకులపేట, ఆనందపురం, పొన్నంపేట, రామచంద్రపురంలోని పంట పొలాలు నీట మునిగాయి. నాగావళీ నదిలో వరదకు ఆమదాలవలస మండలంలోని చీమలవలస, కొత్తవలస, తమ్మయ్యపేట, కనుగులవలస, కొర్లకోట, తురకపేట, నెల్లిపర్తి ప్రాంతాల్లో పంటలు ముంపునకు గురయ్యాయి. మడ్డువలస గేట్లు ఎత్తడంతో పొందూరు మండలంలోని రెల్లిగెడ్డ ఉగ్రరూపం దాల్చి గోరింటా, తాడివాడ ప్రాంతాల్లో పంట పొలాలను ముంచెత్తింది. నియోజకవర్గంలో వరద ప్రభావానికి నీట మునిగిన గ్రామాల ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. పగలూ రాత్రీ తేడా లేకుండా పనిచేస్తూ విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నారు. వణికిపోతున్న సముద్ర తీరప్రాంతాలు : శ్రీకాకుళం జిల్లా పలాస ప్రాంతంలో అర్నబ్ తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో సముద్ర తీరప్రాంతాలు వణికిపోతున్నాయి. పలాస మండలం నుంచి వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మందస మండలం కుడుమ సాయి, డబార్సింగి, గోపాల్ సాయి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మకరజోల, కుంటికోట, అచ్యుతాపురం ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగాయి. వజ్రపు కొత్తూరు మండలం పూండి రైల్వే అండర్ పాస్ పూర్తిగా నీటితో నిండిపోయింది.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా పునరుద్ధరణ పనులు: మంత్రి నారాయణ

అమరావతి, అక్టోబర్ట్ 29: రాష్ట్రంలో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పట్టణాల్లో పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. తుఫాను అనంతర పరిస్థితులపై మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ అధికారులతో ఉన్నత స్థాయి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈసీ ప్రభాకర్ సహా పలువురు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టం వివరాలను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని 8 జిల్లాల పరిధిలోని 10 మున్సిపాలిటీల్లోని 85 ప్రాంతాలు తుఫాను వల్ల తీవ్రంగా ప్రభావితమైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. అయితే, ప్రభుత్వ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన స్పందించి ఇప్పటివరకు ఏడు మున్సిపాలిటీల పరిధిలోని 71 ప్రాంతాల్లో జనజీవనాన్ని పూర్తిగా సాధారణ స్థితికి తీసుకువచ్చినట్లు తెలిపారురోడ్లపై అడ్డంగా పడిన చెట్లు, కూలిపోయిన విద్యుత్ స్తంభాలను ఇప్పటికే పూర్తిగా తొలగించి రాకపోకలను పునరుద్ధరించినట్లు అధికారులు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా జనరేటర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నీటిని సరఫరా చేస్తున్నామని వివరించారుఈ నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణపై

అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి నారాయణ గట్టిగా ఆదేశించారు. ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులను ముమ్మరం చేయాలని సూచించారు. అలాగే ఇవాళ వీధి దీపాలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలని మున్సిపల్ కమిషనర్లను మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆయన స్పష్టం చేశారు.

అన్నదాత సుఖీభవ నిధుల విడుదల.. 46.85 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి

అమరావతి, అక్టోబర్ 29: అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ రెండో విడత నిధులు విడుదలకానున్నాయి. ఈ మేరకు ఏపీ కేబినెట్‌లో నిధుల విడుదలకు నిర్ణయం తీసుకున్నారు. రబీ రైతుల కోసం అనుకున్న సమయానికంటే ముందుగా పీఎం కిసాన్ నిధులు విడుదల చేయాలని కేంద్రం నిర్ణయించింది. పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తున్న సందర్భంగా రేపే అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2026–27 ఆర్థిక సంవత్సరంలో రెండో విడత కింద అక్టోబర్ 30న అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం నిధులను ఏపీ ప్రభుత్వం విడుదల చేయనుంది.

ముంబై ఇండియన్స్‌లో ప్రక్షాళన!

లసిత్ మలింగ సహా ముగ్గురు కోచ్‌లకు ఉద్వాసన

వచ్చే సీజన్‌పై గురి.. కొత్త కోచ్‌ల నియామకంపై ఆసక్తి

ముంబై, అక్టోబర్ 29: ఐదుసార్లు ఐపీఎల్ విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టు వచ్చే సీజన్‌లో విజయాల బాట పట్టేందుకు ఇప్పటి నుంచే ప్రక్షాళన చేపట్టింది. 2026 సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన ఆ జట్టు, తన సహాయక సిబ్బందిలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా శ్రీలంక క్రికెట్ దిగ్గజం, మాజీ ఆటగాడు లసిత్ మలింగతో పాటు మరో ఇద్దరు కోచ్‌లతో సంబంధాలను తెంచుకుంది. బౌలింగ్ కోచ్‌లు లసిత్ మలింగ, పరాస్ మాంబ్రే, ఫీల్డింగ్ కోచ్ కార్ల్ హాప్కిన్సన్ ఇకపై జట్టు కోచింగ్ విభాగంలో కొనసాగబోరని ముంబై ఇండియన్స్ గురువారం ప్రకటించింది. **కొత్త దిశగా ముంబై ఇండియన్స్ అడుగులు** ఇటీవల ముగిసిన ఐపీఎల్ సీజన్‌లో ముంబై ఇండియన్స్ జట్టు తీవ్ర నిరాశపరిచింది. ఐదుసార్లు టైటిల్ సాధించిన జట్టు, 2026 సీజన్‌లో పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానానికి పరిమితమైంది. ఫలితంగా మరోసారి జట్టును పునర్నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే ప్రధాన కోచ్ మహేలా జయవర్ధనే స్థానంలో మాజీ కెప్టెన్ కీరన్ పొలార్డ్‌ను నియమించింది. ఇప్పుడు సహాయక కోచింగ్ సిబ్బందిలోనూ మార్పులు చేపట్టింది. రాబోయే 2027 ఐపీఎల్ సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనే లక్ష్యంతో యాజమాన్యం ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. **మలింగతో ముగిసిన సుదీర్ఘ అనుబంధం** శ్రీలంకకు చెందిన దిగ్గజ వేగవంతమైన బౌలర్ లసిత్ మలింగకు ముంబై ఇండియన్స్‌తో ప్రత్యేక అనుబంధం ఉంది. 2009 నుంచి 2019 వరకు ముంబై జట్టుకు ప్రాతినిధ్యం వహించిన మలింగ, తన బౌలింగ్‌తో ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించాడు. యార్కర్లతో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టడంలో పేరుగాంచిన అతడు, ముంబై

ఇండియన్స్ నాలుగు ఐపీఎల్ టైటిళ్లు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. 2011లో ఛాంపియన్స్ లీగ్ టీ20 విజయంలోనూ భాగస్వామిగా నిలిచాడు. ఆటగాడిగా రిటైర్ అయిన తర్వాత తిరిగి అదే జట్టులో మెంటార్‌గా, బౌలింగ్ కోచ్‌గా సేవలందించాడు. 2024 నుంచి 2026 వరకు బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. ఇప్పుడు అతడి నిష్క్రమణతో ముంబైతో కొనసాగిన సుదీర్ఘ ప్రయాణానికి తెరపడింది. **పరాస్ మాంబ్రే, హాప్కిన్సన్‌కు వీడ్కోలు**మలింగతో పాటు పరాస్ మాంబ్రే, కార్ల్ హాప్కిన్సన్ కూడా ముంబై ఇండియన్స్ కోచింగ్ బృందం నుంచి వైదొలిగారు. పరాస్ మాంబ్రేకు ముంబై జట్టుతో గతంలోనూ అనుబంధం ఉంది. 2010 నుంచి 2017 వరకు జట్టుతో కలిసి పనిచేసిన ఆయన, 2024లో తిరిగి ఫ్రాంచైజీలో చేరారు. యువ బౌలర్లను తీర్చిదిద్దడంలో, జట్టు బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంలో ఆయన సేవలు అందించారు. ఇక కార్ల్ హాప్కిన్సన్ 2025 సీజన్‌కు ముందు ముంబై జట్టులో ఫీల్డింగ్ కోచ్‌గా చేరారు.

భువనేశ్వర్‌కు ఉద్వాసన తప్పదా?

- అశ్విన్ కీలక వ్యాఖ్యలు.. మయాంక్ యాదవ్ లేదా స్పిన్నర్‌కు అవకాశం!
- న్యూజిలాండ్‌తో చివరి రెండు టీ20ల్లో మార్పులు తప్పవా?
- మూడు మ్యాచ్‌ల్లో ఒక్క వికెట్టే.. 11.58 ఎకానమీతో ఇబ్బందులు

భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ జట్టులో స్థానం మరోసారి చర్చనీయాంశంగా మారింది. దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత భారత జట్టులోకి తిరిగి వచ్చిన అతడు, న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. దీంతో రానున్న మ్యాచ్‌ల్లో అతడికి తుది జట్టులో చోటు దక్కుతుందా? లేదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. భువనేశ్వర్ స్థానంలో యువ పేసర్ మయాంక్ యాదవ్ లేదా మరో స్పిన్నర్‌కు అవకాశం కల్పించవచ్చని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. **భువీ స్థానంలో కొత్త ఆటగాడికి అవకాశం?**న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ ఇప్పటికే తొలి మూడు మ్యాచ్‌లను గెలుచుకుని సిరీస్‌ను సొంతం చేసుకుంది. దీంతో మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో ఆటగాళ్లకు విశ్రాంతి కల్పించడం, ఇతర ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వడంపై జట్టు యాజమాన్యం దృష్టి సారించే అవకాశం ఉంది. ఈ అంశంపై అశ్విన్ తన యూట్యూబ్ కార్యక్రమంలో మాట్లాడుతూ.. భువనేశ్వర్ ఇప్పటివరకు బౌలింగ్ చేసిన తీరును పరిశీలిస్తే, అతడి స్థానంలో స్పిన్నర్ లేదా మయాంక్ యాదవ్ ఆడే అవకాశం ఉందని పేర్కొన్నాడు. అలాంటి మార్పు జరిగితే తాను ఆశ్చర్యపోనని తెలిపాడు. **మూడు మ్యాచ్‌ల్లో ఒక్క వికెట్టే!**భువనేశ్వర్ కుమార్ తిరిగి జట్టులోకి వచ్చిన తర్వాత తొలి మూడు టీ20 మ్యాచ్‌ల్లోనూ ఆడాడు. అయితే, ఈ మూడు మ్యాచ్‌ల్లో కలిపి అతడు ఒక్క వికెట్ మాత్రమే సాధించాడు.

అంతేకాకుండా, ఓవర్‌కు సగటున 11.58 పరుగులు సమర్పించుకున్నాడు. టీ20 క్రికెట్‌లో ప్రత్యర్థి పరుగుల వేగాన్ని నియంత్రించడం బౌలర్లకు అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో భువనేశ్వర్ ప్రదర్శనపై విశ్లేషణలు మొదలయ్యాయి. అయితే, గతంలో కొత్త బంతితో స్వింగ్ రాబడుతూ, కీలక సమయాల్లో వికెట్లు తీసిన అనుభవం అతడికి ఉంది. కాబట్టి ప్రస్తుత గణాంకాల ఆధారంగా అతడి భవిష్యత్తుపై ఇప్పుడే తుది నిర్ణయానికి రావడం సరికాదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. **మయాంక్ యాదవ్‌కు మరో అవకాశం?**యువ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ సిరీస్‌లో తొలి మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతడి బౌలింగ్ ప్రదర్శన ఆకట్టుకుంది. అయినప్పటికీ, తర్వాతి మ్యాచ్‌ల్లో అతడికి అవకాశం దక్కలేదు. అతడి స్థానంలో ప్రిన్స్ యాదవ్‌కు అవకాశం కల్పించారు. ఇప్పుడు భువనేశ్వర్ ప్రదర్శన నేపథ్యంలో మయాంక్‌ను తిరిగి తుది జట్టులోకి తీసుకోవచ్చనే చర్చ జరుగుతోంది. మయాంక్ వేగవంతమైన బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టగలడు. మరోవైపు, అనుభవజ్ఞులైన స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి కూడా ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఆడే అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. **మైదానాల పరిమాణం కూడా కీలకమే!** భారత జట్టు ఎంపికపై అశ్విన్ మరో ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించాడు.

వారికన్ స్పిన్ మాయాజాలం..

బంగ్లాదేశ్ విలవిల!

- ఐదు వికెట్లతో వెస్టిండీస్‌కు ఆధిక్యం.. 272 పరుగులకే ప్రత్యర్థి ఆలౌట్
- శతకంతో సత్తాచాటిన షాద్మన్ ఇస్లాం.. రెండో రోజు ఆటలో ఉత్కంఠ

మిర్పూర్: బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో వెస్టిండీస్ ఎడమచేతి వాటం స్పిన్నర్ జోమెల్ వారికన్ తన బౌలింగ్ ప్రతిభతో అదరగొట్టాడు. ప్రత్యర్థి బ్యాటర్లను తన స్పిన్ ఉచ్చులో బిగించి ఐదు వికెట్లు పడగొట్టాడు. అతడి అద్భుత ప్రదర్శనతో బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 272 పరుగులకే ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసింది. దీంతో బంగ్లాదేశ్ కంటే ఇంకా 138 పరుగులు వెనుకబడి ఉంది. **శతకంతో మెరిసిన షాద్మన్ ఇస్లాం** ఓవర్‌నైట్ స్కోరు 213/3తో రెండో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లాదేశ్‌కు ఓపెనర్ షాద్మన్ ఇస్లాం అండగా నిలిచాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 99 పరుగులతో అజేయంగా ఉన్న అతడు, రెండో రోజు ఆరంభంలోనే తన టెస్టు కెరీర్‌లో మూడో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అయితే, జట్టు స్కోరు 221 పరుగుల వద్ద ఉన్నప్పుడు 105 పరుగులు చేసిన షాద్మన్‌ను జాషువా బిషప్ ఎల్బీడబ్ల్యూ ద్వారా వెనక్కి పంపాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన తోహిద్ హృదయ్ 42 పరుగుల వద్దే వెనుదిరిగాడు. దీంతో బంగ్లాదేశ్ బ్యాటింగ్ పతనం మొదలైంది. **కుప్పకూలిన బంగ్లాదేశ్ బ్యాటింగ్ విభాగం**ఒక దశలో పటిష్ఠ స్థితిలో కనిపించిన బంగ్లాదేశ్ జట్టు, కీలక సమయంలో వరుసగా వికెట్లు కోల్పోయింది. మెహిదీ హసన్ మిరాజ్ 15 పరుగులు చేయగా, మాజీ కెప్టెన్ మొమినుల్ హక్ 28 పరుగులు సాధించాడు. కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో 19 పరుగులకే పరిమితమయ్యాడు. వికెట్ కీపర్ బ్యాటర్ లిటన్ దాస్ మాత్రం 34 పరుగులతో నాటౌట్‌గా నిలిచి పోరాడాడు. అయితే, మిగిలిన బ్యాటర్లు పెద్దగా రాణించకపోవడంతో బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్ 97.4 ఓవర్లలో 272 పరుగుల వద్ద ముగిసింది. **వారికన్ ఐదు వికెట్ల ప్రదర్శన**వెస్టిండీస్ బౌలర్లలో జోమెల్ వారికన్ 53 పరుగులిచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. టెస్టు క్రికెట్‌లో అతడికి ఇది నాలుగో ఐదు వికెట్ల ఘనత. అరంగేట్ర టెస్టు ఆడుతున్న జాషువా బిషప్ 61 పరుగులిచ్చి రెండు వికెట్లు సాధించగా, షమర్ జోసెఫ్ 41 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. వారికన్ కీలక సమయాల్లో వికెట్లు తీసి బంగ్లాదేశ్ భారీ స్కోరు సాధించే అవకాశాలను దెబ్బతీశాడు. చివరి ఐదు వికెట్లను కేవలం 19 పరుగుల వ్యవధిలో కోల్పోవడం బంగ్లాదేశ్ బ్యాటింగ్ వైఫల్యానికి అద్దం పట్టింది. **తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ పోరాటం** బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్ ముగిసిన అనంతరం బరిలోకి దిగిన వెస్టిండీస్ ఆరంభంలో దూకుడుగా ఆడింది. అయితే, బ్రాండన్ కింగ్ 15 పరుగుల వద్ద ఔటవడంతో తొలి వికెట్ కోల్పోయింది. మరోవైపు జాన్ క్యాంప్‌బెల్ ధాటిగా ఆడి 54 పరుగులు సాధించాడు. అతడిని మెహిదీ హసన్ మిరాజ్ పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత బంగ్లాదేశ్ బౌలర్లు పుంజుకున్నారు. తైజుల్ ఇస్లాం ఒకే ఓవర్లో కావెమ్ హాడ్జ్ (7), అమీర్ జంగూ (0) వికెట్లు తీసి వెస్టిండీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. **రెండో రోజు ఆటకు వర్షం, వెలుతురు అంతరాయం** ఒక దశలో 90/1తో మెరుగైన స్థితిలో ఉన్న వెస్టిండీస్ 97 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే, టజెనరైన్ చంద్రపాల్ 43 పరుగులతో అజేయంగా నిలవగా, జస్టిన్ గ్రీవ్స్ 15 పరుగులతో అతడికి అండగా నిలిచాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును కొంతవరకు నిలబెట్టారు. వర్షం కారణంగా ఆటకు అంతరాయం కలగడంతో పాటు, వెలుతురు సరిగా లేకపోవడంతో రెండో రోజు ఆట ముందుగానే ముగిసింది. ప్రస్తుతం వెస్టిండీస్ 138 పరుగుల వెనుకంజలో ఉండగా, మూడో రోజు ఆట ఇరు జట్లకు కీలకం కానుంది.

డబ్లిన్ విమానాశ్రయంలో వివక్ష!

కుటుంబంతో కలిసి వెళ్లినప్పుడు చేదు అనుభవం ఎదురైంది

విమానయాన సంస్థ సిబ్బందిపై శ్రీలంక క్రికెట్ దిగ్గజం కుమార సంగక్కర ఆరోపణలు

శ్రీలంక క్రికెట్ మాజీ కెప్టెన్, దిగ్గజ బ్యాటర్ కుమార సంగక్కర ఐర్లాండ్‌లోని డబ్లిన్ విమానాశ్రయంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని సామాజిక మాధ్యమం వేదికగా వెల్లడించాడు. విమానయాన సంస్థ ర్యాన్‌ఎయిర్ సిబ్బంది తనతో పాటు తన కుటుంబ సభ్యుల పట్ల వివక్షపూరితంగా, బెదిరింపులకు దిగినట్లుగా ప్రవర్తించారని ఆరోపించాడు. సిబ్బంది మాట్లాడిన తీరు, విమాన ప్రయాణానికి సంబంధించిన నిబంధనలను అమలు చేసిన విధానం తనను తీవ్రంగా కలచివేశాయని పేర్కొన్నాడు. ఏ ప్రయాణికుడికైనా ఇలాంటి అనుభవం ఎదురుకావడం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశాడు. **సామాజిక మాధ్యమంలో సంగక్కర ఆవేదన**బుధవారం (అక్టోబర్ 28) సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా సంగక్కర తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. డబ్లిన్‌లో ర్యాన్‌ఎయిర్ విమానయాన సంస్థ గేట్ సిబ్బంది నుంచి ఇతర ప్రయాణికులు కూడా ఇలాంటి వివక్షపూరిత ప్రవర్తనను ఎదుర్కొన్నారా? అని ప్రశ్నించాడు. తన కుటుంబంతో కలిసి ప్రయాణిస్తున్న సమయంలో ఎదురైన అనుభవం దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపాడు. సిబ్బంది మాట్లాడిన తీరు, విధానాలను సక్రమంగా అమలు చేయకపోవడం, బెదిరింపులతో కూడిన ప్రవర్తన తనను బాధించాయని పేర్కొన్నాడు. డబ్లిన్‌లో తనకు ఎదురైన తొలి చేదు అనుభవం ఇదేనని వెల్లడించాడు. **మరో శ్రీలంక ప్రముఖుడి స్పందన**సంగక్కర చేసిన వ్యాఖ్యలపై శ్రీలంకకు చెందిన సంజీవ వీరవర్ణ స్పందించాడు. పాశ్చాత్య దేశాల్లో నివసిస్తున్నప్పుడు, ప్రయాణాలు చేస్తున్నప్పుడు తాను కూడా అనేక సందర్భాల్లో వివక్షను ఎదుర్కొన్నానని పేర్కొన్నాడు. దాదాపు 16 సంవత్సరాలు అక్కడ నివసించానని, ఆ తర్వాత కూడా 25 సంవత్సరాల పాటు రాకపోకలు సాగించానని తెలిపాడు. తన అనుభవాల కారణంగా అవసరం ఉంటే తప్ప ఇకపై ఆ దేశాలకు ప్రయాణించాలనే ఆసక్తి లేదని వ్యాఖ్యానించాడు. దీనిపై సంగక్కర స్పందిస్తూ, స్వయంగా ఇలాంటి అనుభవాన్ని ఎదుర్కొన్నప్పుడు మనసును తీవ్రంగా కలచివేస్తుందని పేర్కొన్నాడు. **ర్యాన్‌ఎయిర్ స్పందన కోసం ఎదురుచూపులు**డబ్లిన్ విమానాశ్రయంలో జరిగినట్లు సంగక్కర ఆరోపించిన ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెల్లడికాలేదు. సిబ్బందితో వాగ్వాదం జరగడానికి దారితీసిన పరిస్థితులపై కూడా ఆయన స్పష్టత ఇవ్వలేదు. మరోవైపు, ఈ ఆరోపణలపై ర్యాన్‌ఎయిర్ సంస్థ నుంచి అధికారిక స్పందన వెలువడినట్లు వార్తా కథనాల్లో సమాచారం లేదు. ఈ వ్యవహారం విమానాశ్రయాల్లో ప్రయాణికులతో సిబ్బంది వ్యవహరించే తీరుపై చర్చకు దారితీసింది. **శ్రీలంక క్రికెట్‌లో సంగక్కరకు ప్రత్యేక గుర్తింపు**కుమార సంగక్కర శ్రీలంక క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడిగా గుర్తింపు పొందాడు. వికెట్ కీపర్ బ్యాటర్‌గా, జట్టు కెప్టెన్‌గా దేశానికి ఎన్నో విజయాలను అందించాడు. 2015లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఆయన, టెస్టుల్లో 12,400 పరుగులు, వన్డేల్లో 14,234 పరుగులు సాధించాడు.

టీమిండియా విజయాల్లో బౌలర్లదే కీలక పాత్ర!

ప్రిన్స్ యాదవ్ యార్కర్లపై తిలక్ వర్మ ప్రశంసలు

న్యూజిలాండ్‌పై 5-0తో సిరీస్ క్లీన్‌స్వీప్ లక్ష్యం

ఆక్లాండ్: న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణిస్తున్నారని యువ బ్యాటర్ తిలక్ వర్మ ప్రశంసించాడు. ముఖ్యంగా కీలక సమయాల్లో ప్రిన్స్ యాదవ్ సంధిస్తున్న యార్కర్లు జట్టుకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నాడు. వరుసగా మూడు విజయాలతో సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్, మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచి 5-0తో సిరీస్‌ను ముగించాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపాడు. **కీలక సమయాల్లో బౌలర్ల సత్తా** ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లూ అధిక స్కోర్లతో సాగినప్పటికీ భారత బౌలర్లు ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొన్నారని తిలక్ వెల్లడించాడు. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో, చివరి ఓవర్లలో బౌలర్లు చూపుతున్న క్రమశిక్షణ జట్టు విజయాల్లో కీలకంగా మారిందని తెలిపాడు. ప్రిన్స్ యాదవ్ ఒత్తిడిలోనూ కచ్చితమైన యార్కర్లు వేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేయడం సానుకూల అంశమని కొనియాడాడు. **మైదానం చిన్నదైనా భయం లేదు**నాలుగో టీ20 జరగనున్న ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ మైదానంలో నేరుగా ఉండే బౌండరీలు చిన్నవిగా ఉంటాయని విన్నానని తిలక్ చెప్పాడు. ఇలాంటి మైదానాల్లో బౌలర్లు మరింత జాగ్రత్తగా బంతులు వేయాల్సి

ఉంటుందని అభిప్రాయపడ్డాడు. అయితే మైదానం పరిమాణం కంటే పిచ్ పరిస్థితులు ముఖ్యమని పేర్కొన్నాడు. కీలక సమయాల్లో యార్కర్లు సంధించడం, ప్రత్యర్థి పరుగుల వేగాన్ని నియంత్రించడం విజయానికి అవసరమని తెలిపాడు. **ప్రయాణాల అలసటను సాకుగా చూపం**వరుస పర్యటనల కారణంగా ఆటగాళ్లకు విశ్రాంతి సమయం తక్కువగా లభిస్తున్నప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్నప్పుడు అలసటను సాకుగా చూపకూడదని తిలక్ స్పష్టం చేశాడు. ఐర్లాండ్, ఇంగ్లాండ్, జింబాబ్వే, జపాన్ పర్యటనల అనంతరం న్యూజిలాండ్‌కు రావడంతో సమయ వ్యత్యాసాలకు అలవాటు పడటం కూడా సవాలుగా మారిందని తెలిపాడు. అయినప్పటికీ ప్రతి ఆటగాడు మానసికంగా సిద్ధమై అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని పేర్కొన్నాడు. కోచ్ గౌతమ్ గంభీర్ సూచించినట్లుగా, టీ20ల్లో నెలకొల్పే ప్రమాణాలు వన్డేలు, టెస్టుల్లోనూ ఉపయోగపడతాయని వివరించాడు. **బౌలింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నా** తాను కూడా నెట్స్‌లో బౌలింగ్ సాధన కొనసాగిస్తున్నానని తిలక్ వెల్లడించాడు. ప్రస్తుతం నమన్ ధీర్ బంతితోనూ రాణిస్తున్నాడని, జట్టు అతడి సేవలను సమర్థంగా ఉపయోగించుకుంటోందని పేర్కొన్నాడు. తనకు అవకాశం వచ్చినప్పుడు బౌలింగ్‌తో జట్టుకు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు.

నెట్‌ఫ్లిక్స్‌లో చిరంజీవి 'మెగావర్స్' టాక్ షో..

షూటింగ్ ప్రారంభం

వెండితెరపై దశాబ్దాలుగా తన నటనతో కోట్లాది మందిని అలరిస్తున్న మెగాస్టార్ చిరంజీవి, ఇప్పుడు సరికొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. తన సుదీర్ఘ కెరీర్‌లో మరో వినూత్న అధ్యాయాన్ని మొదలుపెడుతూ, గ్లోబల్ స్ట్రీమింగ్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ కోసం ఒక ప్రత్యేకమైన టాక్ షోతో అలరించబోతున్నారు. 'మెగావర్స్' పేరుతో రూపొందుతున్న ఈ షోతో ఆయన డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు. ప్రస్తుతం ఈ షో షూటింగ్ ప్రారంభమైంది.

భారతీయ సినిమా గొప్ప వారసత్వాన్ని, సినీ ప్రముఖుల జీవితంలోని ఆసక్తికరమైన ఘట్టాలను ప్రేక్షకులకు మరింత దగ్గర చేయడమే లక్ష్యంగా 'మెగావర్స్' రూపుదిద్దుకుంటోంది. ఈ షోలో చిరంజీవి తనదైన చరిష్మా, హాస్య చతురత, లోతైన ఆలోచనా విధానంతో ప్రేక్షకులను అలరించనున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, భిన్న తరాలకు చెందిన స్టార్స్‌తో ఆయన ఆసక్తికరమైన సంభాషణలు జరపనున్నారు. అద్భుతమైన కథలు, ఎన్నో కొత్త విషయాల ఆవిష్కరణలతో ఈ షో సాగనుందని నిర్వాహకులు తెలిపారు. తమ అభిమాన తారల జీవిత ప్రయాణాలు, తెర వెనుక కథలు, వారి వ్యక్తిగత అనుభవాలను చిరంజీవి తనదైన శైలిలో ఆవిష్కరించనున్నారు. ఆయన సహజమైన ఆత్మీయత, సందర్భోచితంగా స్పందించే తీరు ఈ షోకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని భావిస్తున్నారు. తరతరాలుగా ప్రేక్షకులతో ప్రత్యేక అనుబంధాన్ని పెనవేసుకున్న చిరంజీవి, ఈ వేదికపై తన ఆకట్టుకునే వ్యక్తిత్వంతో సందడి చేయనున్నారు. ఆయన హోస్టింగ్‌తో ఈ షో మరో స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.

గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆటమ్ మీడియా వెంచర్స్, ఎస్‌ఓఎల్ ప్రొడక్షన్ ఎల్‌ఎల్ పీ సంస్థలు సంయుక్తంగా ఈ షోను నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ షో చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. నెట్‌ఫ్లిక్స్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్న ఈ 'మెగావర్స్'కు సంబంధించిన మరిన్ని వివరాలను, ప్రసార తేదీని త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

ఆ పాత్ర కోసం ప్రాణం పణంగా పెట్టా : రెజీనా కసాండ్రా

నటి రెజీనా కసాండ్రా తన సినీ కెరీర్‌లో తొలిసారిగా ఒక పూర్తిస్థాయి కమర్షియల్ విలన్‌గా నటిస్తున్నట్లు తెలిపారు. సుందర్ సి దర్శకత్వంలో తెరకెక్కిన 'మూకుత్తి అమ్మన్ 2' చిత్రంలో తాను పోషించిన 'భైరవి' అనే పవర్‌ఫుల్ నెగెటివ్ పాత్ర కోసం ప్రాణం పెట్టి నటించానని ఆమె అన్నారు. ఈ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న రెజీనా పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.ఈ సందర్భంగా దర్శకుడు సుందర్ సి పై రెజీనా ప్రశంసలు కురిపించారు. "గత 30 ఏళ్లుగా తమిళ చిత్ర పరిశ్రమలో ఉంటూ, ఇతర పరిశ్రమలకు వెళ్లకుండానే తమిళ సినిమాను పాన్-ఇండియా స్థాయికి తీసుకెళ్లిన గొప్ప వ్యక్తి సుందర్ సి. అలాంటి దర్శకుడి సినిమాలో ఇంత బలమైన విలన్ పాత్ర లభించడం సంతోషంగా ఉంది. ఇందులో నయనతారతో నా ఫైట్ సీన్స్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తాయి" అని ధీమా వ్యక్తం చేశారు.2020లో ఘన విజయం సాధించిన 'మూకుత్తి అమ్మన్' చిత్రానికి సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతోంది. సుందర్ సి దర్శకత్వం వహించిన ఈ డివోషనల్ కామెడీ చిత్రాన్ని ఇషారి కె. గణేశ్ నిర్మించారు. ఇందులో నయనతార, ఖుష్బూ, స్నేహ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.సినిమా పూజ నుంచి ప్రీ-రిలీజ్ ఈవెంట్ వరకు ప్రతీది ఎంతో గ్రాండ్‌గా నిర్వహించిన నిర్మాత ఇషారి కె. గణేశ్ కు రెజీనా ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి భారీ బడ్జెట్ మహిళా ప్రాధాన్య చిత్రాలు నిర్మించడం తనలాంటి ఎందరో నటీమణులకు కొత్త ఆశను, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని, కథను నమ్మి ముందుకొచ్చే నిర్మాతలకు అందరూ మద్దతుగా నిలవాలని ఆమె కోరారు.

దర్శకుడిగా మారుతున్న రాహుల్ రామకృష్ణ

'అర్జున్ రెడ్డి', 'జాతిరత్నాలు' వంటి చిత్రాలతో తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించిన విలక్షణ నటుడు రాహుల్ రామకృష్ణ త్వరలో మెగాఫోన్ పట్టబోతున్నారు. నటుడిగా మంచి ఫామ్‌లో ఉన్నప్పటికీ, దర్శకత్వంపై దృష్టి సారించినట్టు ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను నటిస్తున్న 'హుషారు-2' సినిమా పూర్తయిన వెంటనే దర్శకత్వ బాధ్యతలు చేపడతానని వెల్లడించారు.

వచ్చే ఏడాది తన దర్శకత్వంలో సినిమా ఉండొచ్చని రాహుల్ సూచనప్రాయంగా తెలిపారు. ఇది పూర్తిస్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని, ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే తానే రాసుకున్నానని చెప్పారు. అంతేకాకుండా, ఈ ప్రాజెక్ట్ కోసం నటీనటుల ఎంపిక కూడా పూర్తయిందని, త్వరలోనే షూటింగ్ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక వివరాలను త్వరలో వెల్లడిస్తామని అన్నారు. కెరీర్ ప్రారంభం నుంచి ఎక్కువగా హీరో ఫ్రెండ్ పాత్రలే రావడం, అవే పాత్రలు పదేపదే చేయాల్సి రావడంతో విసుగు చెందానని, అందుకే దర్శకత్వం వైపు అడుగులు వేస్తున్నానని రాహుల్ వివరించారు. ప్రస్తుతం శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వంలో 'హుషారు-2'లో నటిస్తున్న రాహుల్, దర్శకుడిగా ఎలాంటి వినోదాన్ని పంచుతారో అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

విద్యార్థుల కోసం ఉచిత ఏసీ ట్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్న ధనుష్

ప్రముఖ నటుడు ధనుష్ రాజకీయ ప్రవేశంపై ఊహాగానాలు మరింత బలపడుతున్నాయి. ఇప్పటికే ఆయన తన అభిమాన సంఘాల ద్వారా ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమాలను చేపట్టారు. తాజాగా, తన సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తూ ఆయన తీసుకున్న ఓ కీలక నిర్ణయం ఇప్పుడు తమిళనాట చర్చనీయాంశంగా మారింది. తన 'ధనుష్ నార్పని ఇయక్కం' (ధనుష్ సంక్షేమ ఉద్యమం) సంస్థ ద్వారా రాష్ట్రంలోని పేద విద్యార్థుల కోసం ఉచితంగా ఏసీ ట్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతున్నారు.

2027 జనవరి నుంచి ఈ పథకాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలి దశలో రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లోనూ 10, 12వ తరగతి విద్యార్థుల కోసం 'స్మార్ట్ స్టడీ హబ్స్' పేరిట ఈ ఏసీ ట్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి కేంద్రంలో ముగ్గురు ఉపాధ్యాయులు, ఒక సహాయకుడిని నియమించనున్నారు. వారి జీతభత్యాలను ధనుష్ సేవా సంస్థనే చెల్లించనుంది.ఇప్పటికే ధనుష్ 'తమిళగ ఎఴుచ్చి కళగం' అనే పేరుతో రాజకీయ పార్టీని నమోదు చేశారనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన తన అభిమాన సంఘాలను సంక్షేమ సంస్థగా మార్చి సేవా కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఇటీవల సుమారు 3,000 మంది మహిళా సభ్యులతో చెన్నైలో సమావేశం నిర్వహించడం కూడా ఈ ఊహాగానాలకు బలం చేకూర్చింది. అయితే, తన రాజకీయ ప్రవేశంపై ధనుష్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటనా చేయలేదు. ఈ విద్యా కార్యక్రమం మాత్రం ఆయన రాజకీయ ఆరంగేట్రానికి బలమైన పునాది వేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

కమర్షియల్ హంగులు లేకుండానే పాన్ ఇండియా క్రేజ్..

సాయి పల్లవి సరికొత్త రికార్డ్!

హీరోయిన్లుగా ఎదగాలంటే గ్లామర్ షో చేయాల్సిన అవసరం లేదని సాయి పల్లవి నిరూపించారు. ఎటువంటి హంగులు ఆర్భాటాలు లేకుండా, కేవలం తన నాచురల్ నటనతోనే ఇండియా మొత్తం తిరుగులేని పాపులారిటీ సంపాదించుకున్నారు. దర్శకుడు నితేష్ తివారీ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'రామాయణం' కోసం సాయి పల్లవి భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆమె పారితోషికం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..గ్లామర్ లేదు.. అయినా భారీ పారితోషికం: సాధారణంగా పెద్ద పాన్ ఇండియా సినిమాల్లో హీరోయిన్ల గ్లామర్‌కే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తుంటారు. కానీ సాయి పల్లవి మాత్రం మొదటి నుంచి మేకప్, ఎక్స్‌పోజింగ్‌లకు దూరంగానే ఉంటున్నారు. కేవలం తన నటనతోనే కోట్ల మంది ఫ్యాన్స్ మనసులను గెలుచుకున్నారు. ఇప్పుడు 'రామాయణం' రెండు భాగాల కోసం రూ. 7 కోట్లు తీసుకోవడం ద్వారా, కేవలం నటనను నమ్ముకుని అత్యధిక రీతిలో పారితోషికం పొందే హీరోయిన్లలో ఒకరిగా నిలిచారు. సీతాదేవి పాత్రకు పర్ఫెక్ట్ ఛాయిస్: మన పురాణాల్లో 'సీతాదేవి' పాత్ర చేయడం ఏ నటికైనా చాలా పెద్ద విషయం. ప్రేక్షకుల్లో సీత పాత్రపై ఉన్న గౌరవానికి సాయి పల్లవి రూపం, ప్రవర్తన పర్ఫెక్ట్‌గా సరిపోతాయని డైరెక్టర్ నమ్మారు. ఇక ఎలాంటి గొడవలు, వివాదాలు లేని ఆమె క్లీన్ ఇమేజ్, సింపుల్ లుక్ ఈ క్యారెక్టర్‌కు బాగా సెట్ అవుతాయని అనుకుని ఆమెను ఎంపిక చేశారు. సౌత్ నుంచి నేరుగా బాలీవుడ్ పెద్ద ప్రాజెక్ట్‌లోకి: తెలుగు, తమిళ సినిమాల్లో పక్కింటి అమ్మాయిలా కనిపిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సాయి పల్లవికి ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంది. ఆమె సినిమాలో ఉందంటే ఆ సినిమాపై అంచనాలు పెరుగుతాయి. అందుకే నార్త్, సౌత్ ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి బాలీవుడ్ మేకర్స్ కూడా ఆమెను తమ సినిమాల్లో హీరోయిన్‌గా తీసుకుంటున్నారు. గ్లామర్ షోలకు దూరంగా ఉంటూనే ఇంతటి క్రేజ్, మార్కెట్ సంపాదించడం సాయి పల్లవికి మాత్రమే సాధ్యమైందని చెప్పొచ్చు.

తుపాను బాధితులకు సంఘీభావం.. 'కల్ట్' ప్రీ-రిలీజ్ ఈవెంట్ రద్దు

టాలీవుడ్ యువ నటుడు విష్వక్ సేన్ తన రాబోయే చిత్రం 'కల్ట్' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌ను 'అర్నాబ్' తుపాను అతలాకుతలం చేస్తున్న నేపథ్యంలో, బాధితులకు సంఘీభావంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈరోజు ఈ వేడుకను రద్దు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ మేరకు ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. "ఆంధ్రప్రదేశ్‌లో అర్నాబ్ తుపాను ఎలాంటి విధ్వంసం సృష్టిస్తోందో అందరికీ తెలుసు. ఇలాంటి కష్టకాలంలో మనం బాధితులకు అండగా నిలవాలి. ఇప్పుడు వేడుకలు నిర్వహించడం సరికాదని భావించి ఈవెంట్‌ను రద్దు చేస్తున్నాం. మనమంతా ఏపీకి అండగా నిలవాలి" అని విష్వక్ సేన్ పేర్కొన్నారు.అయితే, ప్రీ-రిలీజ్ ఈవెంట్ మాత్రమే రద్దు చేశామని, సినిమా ప్రచార కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ రోజు ఒక ప్రెస్ మీట్ నిర్వహించి, 'కల్ట్' రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇక ఈ చిత్రం ముందుగా ప్రకటించినట్లుగానే అక్టోబర్ 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ విడుదల తేదీలో ఎలాంటి మార్పు లేదని చిత్రబృందం స్పష్టం చేసింది.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888